ఆంధ్రపత్రిక

3/70 21

The Andhra Patrika, Madras. } Regd. No. M. 1118 Vol. 34 No. 315 MONDAY 8th MARCH 1948 వెల ఒక అణా { Founder: K. Nageswara Rao

"మన పంటకు లాభదాయకమైన విక్రయశాలలను సంపాదించాలి"

పొగాకు ఉత్పత్తిదారుల పురోభివృద్ధికి ప్రభుత్వకృషిని వివరిస్తూ సర్ దత్తార్‌సింగ్ ప్రకటన

గుంటూరులో అఖిలభారత పొగాకు రైతుల మహాసభ ఉపన్యాసాలు, తీర్మానాలు

గుంటూరు, మార్చి 6: అఖిలభారత పొగాకు రైతుల మహాసభ ఆంధ్రరాష్ట్ర పొగాకు రైతులసంఘ అధ్యక్షులు శ్రీ గోగినేని లక్ష్మీనారాయణగారి అధ్యక్షతను నిన్న జరిగెను. మహాసభకు రాష్ట్ర, కేంద్రప్రభుత్వముల పొగాకు మార్కెటింగు సలహాదారులు, ఎక్సైజు అధికారులు, అఖిలభారత పొగాకు రైతులసంఘ అధ్యక్షులు కార్యదర్శులు, బాచిన సుబ్బారావు, సి. ఎల్. పటేలు, జి. రాఘవరావుగార్లు హాజరైరి.

ప్రారంభోపన్యాసము

కేంద్రప్రభుత్వ వ్యవసాయశాఖా కార్యదర్శి సర్ దత్తార్‌సింగుగారు మహాసభను ప్రారంభించుచు యిట్లు ఉపన్యసించిరి.

"దేశాభివృద్ధికి రైతే ఆధారము. అట్టి రైతు అభివృద్ధికి అందరు ప్రయత్నించవలెను. భారతదేశములో ఉత్పత్తి చేయబడుచున్న మొత్తము పొగాకులో దాదాపు 2/8 వంతుల పొగాకు మదరాసు రాష్ట్రములో ఉత్పత్తి చేయబడుచున్నది కాని మదరాసురాష్ట్రములోని పొగాకు ఉత్పత్తిదారులకు రావలసినంత ఆదాయము వచ్చుటలేదను విషయము నాకు తెలియును. పొగాకుపంట అభివృద్ధికి ముఖ్యముగా బొగ్గు కావలసినంత కావలసియున్నది. దేశంలో బొగ్గు ఉత్పత్తి చాలినంత లేనందువల్ల పొగాకు

(3-వ పేజి చూడుడు)

"అధికారం కోసరం ఎంతటి నీచాతినీచానికైనా ఒడిగడతారు"

కమ్యూనిస్టులపై బ్రిటిష్ ఉపప్రధాని నిశితవిమర్శ

రష్యా దురాక్రమణవల్ల తృతీయసంగ్రామప్రమాదం దగ్గరపడుతున్నదని చర్చిల్ హెచ్చరిక

లండన్, మార్చి 6: "కమ్యూనిస్టులు ప్రజాస్వామికానికి ప్రబలశత్రువులని, అధికారసంపాదనకు వారు ఎంతటినీచాతినీచానికైనా పాల్పడతారనీ, ఎలాంటి దౌర్జన్య చర్యలకైనా నిస్సందేహంగా పాల్పడతారని చెకొస్లొవేకియా సంఘటనలు ఋజువు చేసినవి" అని బ్రిటిష్ ప్రభుత్వ ఉపప్రధాని హెర్బర్ట్ మారిసన్ లింకలన్‌షైర్‌లో జరిగిన ఒక కార్మికసభలో మాట్లాడుతూ అన్నారు.

కమ్యూనిస్టులతో సహకరించాలని సూచించే అమాయకపు సోషలిస్టుల నుద్దేశించి మారిసన్ ఇలా అన్నారు: "చెకొస్లొవేకియాలోని కార్మిక సంఘాల కార్యకలాపాలకంటె కార్మికసంఘాలు, స్వాతంత్ర్యప్రియులు [illegible] అంశాలు చాలా ఉన్నవి. అందులో పాఠకులు ఏమీ లేదు. అంతా కళ్ళకు కట్టినట్టు కన్పిస్తూనే ఉంది. బ్రిటిష్ప్రజలు ఈ హెచ్చరికను గుర్తింపక పోరు. స్వాతంత్ర్య ప్రజాస్వామికములైన ఫ్రాన్సు, ఇటలీ ప్రజలు, ప్రపంచంలోని ఇతర ప్రజాస్వామిక దేశాల ప్రజలు కూడా చెకొస్లొవేకియా సంఘటనల గుణపాఠాన్ని గ్రహించాలనే నా నమ్మకం."

చర్చిల్ హెచ్చరిక

"రష్యాసామ్రాజ్య విస్తరణకు తీసుకుంటున్న ప్రతి ఒక్కచర్యవల్లా తృతీయ ప్రపంచసంగ్రామం దగ్గిరపడుతున్నది" అని యుద్ధకాలంలో బ్రిటనుకు ప్రధానమంత్రిగా పనిచేసిన విన్‌స్టన్ చర్చిల్, క్రాయిడన్ నియోజకవర్గమునుండి పార్లమెంటు ఉపఎన్నికకు పోటీచేస్తున్న కన్సర్వేటివ్ పక్ష అభ్యర్థికి వ్రాసిన లేఖలో ప్రకటించాడు.

"నేడు సభ్యులకున్న ప్రతిఒక్కరూ మనం ఇప్పటికంటె కూడా అత్యంత ప్రమాదభరితమైన పరిస్థితులలోకి పోతున్నామని గ్రహించగలరు."

మహాత్ముని హత్యజరిగిన తావులో మంటపనిర్మాణం

ప్రతిరోజు పూజా పునస్కారాలు

న్యూఢిల్లీ, మార్చి 6: బిర్లా భవన ఆవరణలో మహాత్ముని హత్య జరిగిన ప్రాంతమున ఒక మంటపం నిర్మింపబడినది. మహాత్ముని రక్తంవల్ల పునీతమైన ఆ ప్రదేశంలో ఏర్పాటయిన ఈ మంటపంవద్ద అను నిత్యం పూజా పునస్కారములు జరుగుచున్నవి. ఆ మంటపంపై మహాత్ముని హత్యజరిగిన తేదీ సరియైన కాలముతోబాటు 'హే రామ' అన్న మహాత్ముని ఆఖరుమాటలు కూడ చెక్కబడినవి.

దుండగులను తుడిచివేయడానికి కాశ్మీర్ ప్రజల దృఢసంకల్పం

పత్రికా విలేఖరుల సభలో అబ్దుల్లా ఉద్ఘాటన

న్యూఢిల్లీ, మార్చి 6: కాశ్మీర్ ప్రధాని అయిన తరువాత షేక్ మహమ్మద్ అబ్దుల్లా ప్రథమ పర్యాయం యీ రోజున పత్రికా విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ, "తమ సంస్థాన భూభాగంనుంచి దుండగులను పూర్తిగా తుడిచిపెట్టడానికి జమ్మూ కాశ్మీర్ ప్రజలు దృఢసంకల్పంతో ఉన్నారు" అని అన్నాడు.

సంస్థానంలో మామూలు పరిస్థితులు యేర్పడిన తరువాత ప్రజలే తమ భవితవ్యాన్ని తాము నిర్ణయించుకొంటారు. నా మటుకు నేను బ్రతికితే ఇండియాతోనే బ్రతకడానికి, చస్తే ఇండియాతోనే చావడానికి ఇండియా పేరు ప్రతిష్ఠలను, శక్తిని బలపర్చడానికి నేను నిశ్చయించుకొన్నాను.

(2 పేజి చూడుడు)

"ప్రతి మనిషి నిష్కల్మషంగా ప్రవర్తించాలి"

సి. రాజగోపాలాచారిగారి ప్రబోధము

కలకత్తా, మార్చి 6: పశ్చిమ బెంగాలు గవర్నరైన సి. రాజగోపాలాచారిగారు నిన్న కలకత్తాకు 23 మైళ్ల దూరములో నున్న బిన్నూరుకు వెళ్లిరి. అచట హరిజన విద్యామందిరమును, హుగ్లీ ఇమాంబారా మున్నగువాటిని సందర్శించిరి. హుగ్లీ బిన్నూరా పట్టణ కాంగ్రెసుకమిటీ, హుగ్లీ హరిజన విద్యామందిరమువారు, బిన్నూరా రేటుపేయర్ల సంఘమువారు రాజగోపాలాచారిగారికి సన్మానపత్రములను సమర్పించిరి.

ఈ సన్మానపత్రములకు ప్రత్యుత్తరమొసంగుచు రాజగోపాలాచారిగారిట్లు చెప్పిరి.

భారతదేశమునకు నూతన అధికార ప్రతిపత్తి లభించినది—అందువల్ల మనలో ప్రతివానికి ఒక క్రొత్తహోదా ఒక క్రొత్త బాధ్యత ఏర్పడింది. కనుక ప్రతిమనిషియును పూర్తిగా నిష్కల్మష హృదయముతో వ్యవహరించవలెను. ఈ విషయమును నేను ప్రజలందరికి నిరంతరముగా బోధించి మనస్సులలో నాటుకొను నట్లు చేయగల్గిన యెడల, నా గవర్నరు ధర్మమును నేను నిర్వర్తించినవాడ నగుదును. మనమందరము పరస్పర ప్రేమాభిమానములతో వ్యవహరించవలెనని గాంధీజీ కోరెను. గాంధి మహాత్ముడు సజీవుడై మనలను కనిపెట్టి చూచుచున్నాడనే భావముతో మనము ప్రవర్తించిన యెడల, అంతా సవ్యముగా సాగుచుండగలదు. దేశములో ఒక నూతన ప్రబోధ సంచలనం కలిగింది. ఏదో ఒకటి రెండు పట్టణములకు సౌకర్యములను కల్పించుటవల్ల ప్రజలు తృప్తిపడరు. పన్నుల విధానము మార్పు చెందవలెను.

నేటి సాయంకాలము తిరిగి రాజగోపాలాచారిగారు కలకత్తాకు వెళ్లిరి.

మైసూర్ విద్యాలయాల్లో గాంధిజీచిత్రపటము

బెంగుళూరు, మార్చి 6: మైసూరు సంస్థానంలోని అన్ని హైస్కూళ్లలోనూ మిడిలు స్కూళ్లలోనూ గాంధీమహాత్ముని చిత్రపటాన్ని అందరికీ కనిపించేచోట్ల ఉంచాలని మైసూరు ప్రభుత్వం హెడ్మాస్టరందరికీ ఉత్తరువు చేసింది.

ఐక్యరాజ్యసమితి ప్రస్తుత స్వరూపం మొదట అనుకున్నదికాదు

ప్రధానాశయాలను నెరవేర్చలేకపోయినదని ట్రిగ్వీలీ విమర్శ

న్యూయార్కు, మార్చి 6: ఐక్యరాజ్య సమితి మొదట అనుకున్నట్లుగా కాక, ఒక నూతన స్వరూపాన్ని దాల్చింది. అది సక్రమంగా తన కర్తవ్యాన్ని నెరవేర్చేందుకు అనువైన విధంగా పనులు ప్రవర్తించటం లేదు. ఎంతో ముఖ్యమయినవీ, అవసరమయినవీ అయిన కార్యాలను కూడా మేము సాధించలేక పోయినాము. పరమాణుశక్తిని కంట్రోలు చేయటం, వివిధ దేశాల సైనిక బలాలు పెరగకుండా తగ్గించి కంట్రోలు చేయటం, ఐక్యరాజ్య సమితి నిర్ణయాలను అమలు జరిపేందుకు తగిన సైన్యాన్ని ఏర్పర్చటం, వీటిలో దేనినీ మనం చేయలేక పోయినాము" అని ఐక్యరాజ్య సమితిని స్థాపించినప్పటినుంచీ ప్రధాన కార్యదర్శిగా వున్న ట్రిగ్వీలీ ఈవేళ విమర్శించాడు.

టర్కీలో జెక్ రాయబారి రాజీనామా

ప్రాగ్, మార్చి 6: టర్కీలోని జెకొస్లొవేకియా రాయబారి యంద్రిచెక్ లోప్రాడ్ రాజీనామా చేశాడు.

కర్నూలు కమ్యూనిస్టుల అరెస్టు

కర్నూలు, మార్చి 7: స్థానిక పోలీసులు నిన్న ఉదయం మల్లయ్య, తిప్పారెడ్డి అను ఇరువురు కమ్యూనిస్టులను అరెస్టు చేశారు. వీరిద్దర్నీ ఈ రోజు వేలూరు సెంట్రల్ జెయిల్‌కు పంపించారు. జిల్లా కమ్యూనిస్టు పార్టీ కార్యాలయాన్నీ, మహబూబు నగరం జిల్లా ఆంధ్ర మహాసభ కార్యాలయాన్నీ సోదాచేశారు. కొన్ని కరపత్రాలను పట్టుకున్నారు. పి. హనుమంతరావ్, టి. జమ్మన్నగార్ల ఇండ్లను కూడా సోదాచూశారు. వీరిని అరెస్టు చేయాలనుకున్నారు. కాని వీరు కన్పించకుండా పోయినారు.

ఏలూరు

ఏలూరు, మార్చి 6: స్థానిక పోలీసు ఇన్‌స్పెక్టరు రిజర్వు పోలీసుల సహాయంతో నిన్న వుదయం పశ్చిమ గోదావరిజిల్లా కమ్యూనిస్టుపార్టీ కార్యాలయమును సోదాచేసిరి.

నంద్యాల

నంద్యాల, మార్చి 6: స్థానిక కమ్యూనిస్టు పార్టీ సభ్యుడు కోడినరసింహంను నేడు పోలీసులు ప్రజారక్షణ చట్టంకింద అరెస్టు చేసిరి.

బాధ్యతాయుత ప్రభుత్వస్థాపనకు సమ్మతిస్తేనే నిజాంతో సంప్రతింపులు

సంస్థానరాజకీయ పక్షాలకు ప్రముఖుల హెచ్చరిక

హైదరాబాద్, మార్చి 6: "బాధ్యతాయుత ప్రభుత్వస్థాపనకూ, ఇత్తేహాదుల్ రజాకర్ దళాలను రద్దుచేయటానికి వయోజన వోటింగుపద్ధతిమీద శాసనపరిషత్తును నిర్మించటానికీ, నిజాం ప్రభుత్వం ముందుగా అంగీకరించనిదే ప్రభుత్వంతో రాజకీయ పక్షాలు సంప్రదింపులకు దిగటం చాలా హానికరం" అని నిజాం నాయకులు చాలామంది సంస్థానంలోని రాజకీయపక్షాలను హెచ్చరిస్తూ ఒక సంయుక్తప్రకటన చేశారు. ఢిల్లీ సంప్రదింపులకు వెళ్లేముందు నిజాం ప్రధాని లాయిక్ ఆలీ, అన్నిపక్షాలతోనూ సంప్రదిస్తానని ప్రకటించటంవల్ల వారీ హెచ్చరిక చేశారు.

ఎం. ఆర్. టక్నే, కృష్ణస్వామిముదిరాజ్, మాధవరావ్ అన్వారీ, బారిస్టర్ వినాయకరావు, ఛిక్కాజీపటేల్, శ్రీనివాసరావ్ మద్నూర్‌కర్, సంస్థానవిద్యార్థి ఫెడరేషన్ ఉపాధ్యక్షుడు ప్రేంకుమార్, ప్రేమిలాల్ శ్రీకిసాండే, రామారెడ్డి, బూర్గుల వెంకటేశ్వరరావు మొదలైనవారు ఈ క్రింది ప్రకటనచేశారు.

"హైదరాబాద్ ప్రతినిధివర్గం ఢిల్లీ నుండి తిరిగివచ్చింది. ఢిల్లీకి వెళ్లబోయే ముందు చెప్పినట్లు నిజాం ప్రధాని వివిధ

(3-వ పేజి చూడుడు)

పాకిస్తాన్‌లో లీగుకు తావులేదు

భారతదేశంతో సమాధానపడవలసిందని అధికారులకు సురవర్దీ సలహా

కరాచి, మార్చి 6: బెంగాలు మాజీప్రధాని హెచ్. ఎస్. సురవర్దీగారు నేడు పాకిస్థాను పార్లమెంటులో, ఖాన్ అబ్దుల్ గఫూర్‌ఖాన్‌గారు ప్రతిపాదించిన బడ్జెటు కోత తీర్మానముపై ప్రసంగించుచు తాను భారత యూనియను పౌరుడని ప్రకటించెను.

తాను భారతదేశ పౌరుడుగా నుండుటను, పాకిస్థాన్ పార్లమెంటులో ప్రసంగించుటకును వైరుధ్యమేమియు లేదనిచెప్పుచు సురవర్దీగారిట్లనిరి:

"పాకిస్థాను అధినివేశమునకు లాభకరముగా నుండునట్టి, ప్రజల అభ్యున్నతికి తోడ్పడునట్టి మాటలు నేను చెప్పుటకు రాజ్యాంగ సంబంధమైన, న్యాయసంబంధమైన, లేదా నైతిక సంబంధమైన అడ్డంకులు నిషేధములు యేమియు లేవు. పాకిస్థాను సుస్థిరత్వము పాకిస్థానుయెడల సద్భావముపైనను, ఇండియా పాకిస్థానుల పరస్పర స్నేహసంబంధములపైనను ఆధారపడియున్నది. ఈ రెండు పాకిస్థాను సుస్థిరత్వమునకు మూలాధారములు. ప్రజలసహకారభావముపైనను, సద్భావముపైనను ప్రభుత్వమాధారపడనియెడల అది కాలక్రమేణ నాశనమగును. ఈ సందర్భమున నాకు గాంధి మహాత్ముడు గావిం

(2 వ పేజి చూడుడు)

"ధనికులుతగినంత, దరిద్రులుఓపినంత, గాంధీ స్మారకనిధికి విరాళమివ్వాలి"

శక్త్యానుసారం ఇవ్వవచ్చునని కార్యదర్శి ప్రకటన

న్యూఢిల్లీ, మార్చి 6: "గాంధీ జాతీయ స్మారక నిధికి ప్రతివ్యక్తి కనీసం 10 రోజుల రాబడిని విరాళంగా సమర్పించాలని, రాష్ట్రపతి రాజెన్‌బాబు, ప్రధాని పండిట్ నెహ్రూ విజ్ఞప్తి చేశారు. అయితే అధికంగా ధనాన్ని గడించుకొనియున్న ధనికులు, తాము నిధికి విరాళమివ్వవలసింది 10 రోజుల ఆదాయమేనని అనుకోగూడదు. తమస్థితి ననుసరించి తగినంతగా నిధికి సమర్పించాలి. 10 రోజుల ఆదాయాన్ని నిధికి సమర్పించలేనివారు, తమ శక్త్యానుసారం యిచ్చేమొత్తం ఒకసారిగాని, లేక వాయిదాల ప్రకారంగాని యివ్వాలి. నిరుపేద యిచ్చే దమ్మిడీని గూడా సంతోషంతో స్వీకరిస్తాము. నిధి ఆశయసాధనకు యీ దమ్మిడీ గూడా తోడ్పడగలదు" అని గాంధీ జాతీయ స్మారకనిధి ప్రచురణ కార్యదర్శి విజ్ఞప్తి చేశాడు.

"గాంధీజీ ఉత్తమ ఆదర్శాలను భారత జాతి ఐచ్ఛికంగా అవలంబించి ఆచరించడానికి తోడ్పడేనిమిత్తమై యీ నిధి

3 వ పేజీ చూడుడు

తూర్పు పంజాబు అసెంబ్లీ సమావేశం

సిమ్లా, మార్చి 6: తూర్పు పంజాబు అసెంబ్లీ బడ్జెటు సమావేశము నేడు సిమ్లాలో జరిగెను. గాంధిమహాత్ముని గౌరవ సంస్మరణార్థము నేడు సభ వాయిదా వేయబడెను. సభ్యులందరును రెండు నిమిషములు మౌనముగా నిలబడిరి. సభాధ్యక్షుడు, ప్రధానమంత్రి, సభ్యులు మంత్రులు జ్ఞాని కర్తార్ సింగు, లాలా భీమసేన్ సాచార్ మున్నగు సభ్యులు మహాత్ముని స్తుతించుచు ఉపన్యసించిరి. సభకు తూర్పు పంజాబు గవర్నరు త్రివేదిగారు అధ్యక్షత వహించిరి. పశ్చిమ పంజాబు నుండి వచ్చిన మహమ్మదీయేతర సభ్యులు కొందరు నేడు ప్రమాణ స్వీకారము చేసిరి.

ప్రధానమంత్రి గోపీచంద్ భార్గవగారు రేపు మార్చి 8 తేదిని 1948-49 ఆదాయవ్యయ అంచనా లెక్కలను సభలో ప్రతిపాదించెదరు.

పాకిస్థానుకు భారత ప్రభుత్వమునకు స్నేహ సంబంధము నేర్పరచుటకును హిందూ మహమ్మదీయ సఖ్యతను సమకూర్చుటకును తూర్పు పంజాబు సభ్యులను పశ్చిమ పంజాబు ఎక్కడ ఎవరికి [illegible] ప్రయత్నము చేయవలెనని సభాధ్యక్షుడైన సర్దార్ కపూరుసింగు ఉపన్యసించుచు చెప్పిరి. గాంధిమహాత్మునకు మనము గౌరవముచూపి సమర్పించగల దిట్టి పవిత్రసేవ తప్ప మరొకటి లేదని చెప్పిరి.

తూర్పు పంజాబులోని స్వగ్రామములను వీడి పశ్చిమ పంజాబుకు వెడలిపోయిన ముసల్మానులందరును తిరిగి తూర్పు పంజాబుకు రావలసినదిగా వారిని ఆహ్వానించుచు ఒక విజ్ఞప్తి చేయవలెనని చౌదరి సురాజ్ మల్ గారు చెప్పిరి.

గాంధిమహాత్ముని ప్రశంసించుచు సభలో శన్నోదేవి, సీతాదేవి, ప్రకాశవతి అను ముగ్గురు స్త్రీ సభ్యురాండ్రు ఉపన్యసించిరి.

జాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ సమావేశం

బొంబాయి, మార్చి 6: జాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ (ఐ. ఎన్. టి. యు. సి.) అధ్యక్షుడు హరిహరనాథ శాస్త్రి అధ్యక్షతన ఈ సంస్థ నేడు బొంబాయిలో సమావేశమై పారిశ్రామిక ఒడంబడికను అమలు జరపటానికి విధానాలను ఆలోచించింది. అన్ని రకాల పరిశ్రమల్లోనూ కార్మికులకు కనీస జీతాలను నిర్ణయించే విషయాన్ని కూడా చర్చించినట్లు తెలుస్తున్నది. గాంధీమహాత్ముని మరణానికి సంతాపాన్ని సూచిస్తూ వారొక తీర్మానాన్ని చేశారు.

సమావేశంలో బొంబాయిరాష్ట్ర కాంగ్రెసు అధ్యక్షుడు ఎస్. కె. పాటిల్, బొంబాయి కార్మికమంత్రి నందా, బొంబాయిరాష్ట్ర జాతీయ ట్రేడ్‌యూనియన్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆబిద్ అలీజాఫర్ భాయ్, అహమదాబాద్ మజ్దూర్ సంఘ కార్యదర్శి ఖండూభాయ్ దేశాయ్, బి. కె. ముఖర్జీ, మి. కె. శర్మ, సురేశ చంద్రబెనర్జీలు పాల్గొన్నారు.

ప్రకటన

అనంతపురం మునిసిపాలిటీ

అనంతపురం మునిసిపాలిటీలోని శ్రీ లక్ష్మీపురము 4-వ రోడ్డుకు చేరికలో యుండిన కొన్ని సర్వే నంబరు 4-3-48 తేది బహిరంగముగా వేలము వేయబడు నని 22-2-48 తేదీ గల శ్రీ సాధన పత్రికయందు ప్రచురింపబడియుండెను. అయితే యొక్క [illegible] రానందున యిదివరకు ప్రచురించిన షరతులకేరకు సదరి స్థలములు అదివారము 13-3-48 తేదీ వుదయము 9 గంటలకు స్థలమువద్ద బహిరంగముగా వేలము వేయబడును.

పి. నాగభూషణం నాయుడు,
కమీషనర్.

[illegible]

యాలమంచిలి డి॥ మునసబుకోర్టులో
O. S 328 of 47

వాది: ధర్మాల అప్పలస్వామి:
ప్రతివాదులు: కొరే వరవయ్య వగయిరా,
1-వ ప్రతివాది కొరే వరవయ్యకు

పైనెంబరులో వాది రు 148-1-8 లకు రిజిస్టరీ యివేజు [illegible] అనుబట్టి నీ వగయిరాలు పయిని దావా వేశాగా 1-వ ప్రతివాదికి పయిని నీకు నోటీసు నిమిత్తము 15-3-48 తేదిని వాయిదా పడినందున సదరు దావాలో నీ కేమయినా ఆక్షేపణలున్నయెడల 15-3-48 తేదిని కోర్టుయందు 10 గంటలకు హాజరయి తెలియపర్చవలెను. అలాగు హాజరుకానియెడల నీపయిని ఏకపక్షముగా డిక్రీ కాబడును. ఇందుమూలముగా తెలియపరచడమయినది.

కె. సుబ్బారావు,
వాది తరఫు అడ్వోకేటు.

[illegible]పర్తి హెచ్చరిక

(1-వ పేజీ తరువాయి)

చి యుండిన ప్రకటన జ్ఞాపకము వచ్చుచున్నది. ఇండియన్ యూనియను ముసిముంలను పంపివేసి హిందూ రాజ్యము స్థాపించిన యెడల హిందూమతము నాశనమగునని ఆయన ఆ ప్రకటనలో చెప్పెను. పాకిస్థానమందలి మహమ్మదీయేతరులను పాకిస్థాను ఉద్వాసన చెప్పినయెడల పాకిస్థానులో ఇస్లాము నాశమగును. అప్పుడు పాకిస్థాను నందలి ఇస్లామ్ మతము సమానత్వము, సోదరత్వము, సహనభావము అను మహోన్నతమైన సిద్ధాంతములకు అవకాశము నుండదు. ఇతరుల ఇస్లామ్ మతమునకు ఉపద్రవము వాటిల్లు చుండెనని నినాదము గావించుచుండిరి. ఈ నినాదము పాకిస్థానుకు ఉపద్రవము వాటిల్లుచున్నది అను నినాదముగా మారుచున్నది. ఇట్టి నినాదమును గావించినచ్చిన యెడల పాకిస్థాను ప్రభుత్వము ఒక ముఖ్యమైన పని చేసెను పాకిస్థాను ప్రభుత్వమును హెచ్చరించుచున్నాను. ముస్లిమేతర మైనారిటీల యెడల సుహృద్భావము, ఉదారభావము వెల్లడించి వారిని తమలోని వారినిగా [illegible] పాకిస్థాను ప్రభుత్వము కోరుచున్నాను. పాకిస్థాను ముఖ్యమంత్రి ముస్లిమ్‌లీగు తావు లేదని ఖాన్ అబ్దుల్ గఫూర్ ఖాన్ గారు చెప్పి [illegible] పూర్ణ [illegible] భవించుచున్నాను. పాకిస్థాను మైనారిటీల యెడల న్యాయం [illegible] ధర్మంగాను వ్యవహరింపవలసి యున్నది. పాకిస్థాన్ నందలి ముస్లిమ్‌లీగ్ ప్రభుత్వము తనవిధికి తప్పినది ముస్లింలీగ్ విధానము [illegible] అనుసరించలేదు. ముస్లిమ్‌లీగ్ తీర్మానాలను ఆది కొపలపాలు చేసినది. భారతదేశ విభజనమైన తర్వాత ఇండియాకు వెళ్లిన మైనారిటీ సంఘములవారిని పాకిస్థాను రప్పించుటకు ప్రయత్నించవలెను. పాకిస్థాను ప్రభుత్వము మైనారిటీల సంఘముల వారికి హెచ్చుగా ప్రభుత్వోద్యోగము లివ్వవలెను. ప్రభుత్వమువారు తమన్ను విశ్వసించుచున్నారను భావమును కలిగించు బాధ్యత గల ఉద్యోగములను మైనారిటీ సంఘముల వారికివ్వవలెను. మైనారిటీల క్షేమములను కనిపెట్టియుండు ఒక ప్రత్యేక శాఖ నేర్పరుపవలెను. మైనారిటీ సంఘముల వారికి రాష్ట్రీయ ప్రభుత్వములలోను, పాకిస్థాన్ ప్రభుత్వములోను మంత్రి పదవులు పార్లమెంటరీ కార్యదర్శి పదవులు యివ్వవలెను. అప్పుడు వారు తాము మెజారిటీ సంఘమువారిదాక్షిణ్యముపై ఆధారపడియున్నామని తలపరు అప్పుడు వారికి ప్రభుత్వనిర్వహణములో పాలుండును.

అప్పుడు వారు తాము దాసులని, బానిసలని తలపరు. ప్రభుత్వములో తాము ఒక [illegible] భాగమని తలతురు. అప్పుడుగాని వారు అంతర్గత సంస్థలలో మిమ్ము [illegible] కాని వచ్చెదరు.

ఇండియా పాకిస్థానుల మధ్యనుండి కిడ్‌కు [illegible] ఛిద్రభవింప జాలకున్నందున భీతావహము ప్రబలియున్నది. ఆర్థికదుస్థితి రెండు దేశములను బీదదేశములుగా చేయును. ఈ మన సౌభాగ్యమునకు కారణభూతమగు వర్తకము వ్యాపారము సన్నగిల్లును. నిరుద్యోగము, అరాజకము ప్రబలును. పాకిస్థాను యొక్క దినదినము [illegible] సంఘర్షణ యేర్పడునని యెవ్వరూ తలంచియుండిరా? రెండు దేశములకు సమానమగు సమస్యలను పరిష్కరించుటకును, ఉభయ దేశముల మధ్య సహకారము పెంపొందించుటకును పాకిస్థాను ఇండియాలు ప్రయత్నించి [illegible] కలిసికొనుచుండవలెనని కోరుచున్నాను. ఇండియన్ యూనియను ప్రజలలో సుహృద్భావము నెలకొల్పుటకు బాధ్యత మైనందున సుహృద్భావమును పెంపొందించు ప్రయత్నములు చేయవలెను. ఇండియన్ యూనియను కూడ సుహృద్భావమును వెల్లడించునని ఆశించుచున్నాను. ఆర్థికసమస్యలను పరిష్కరించుటకు పాకిస్థాను ప్రభుత్వ మంత్రులు ఇండియన్ యూనియను మంత్రులు కలిసికొని [illegible] ఇండియా పాకిస్థానుల మధ్య కష్టములు [illegible] యేర్పడునని [illegible]

న్యాయస్థానంలో ప్రతినిధుల చేరిక

న్యూయార్కు, మార్చి 6: భద్రతా సమితిలో కాశ్మీర్ సమస్యపై [illegible] నికి భారత ప్రతినిధివర్గానికి చెందిన గోపాలస్వామి అయ్యంగార్, ఎం. సి. సెటల్వాడ్ [illegible] బొంబాయిలో [illegible] నాన్ని [illegible]

భద్రతాసమితి సోమవారం నాడు కాశ్మీర్ పై చర్చను ప్రారంభిస్తుంది. [illegible] ఇండియా ప్రతినిధి [illegible] లిఖిత యేల్ [illegible] [illegible] వ్యవహార [illegible] వాల్లో [illegible] ప్రస్తుత [illegible] డ్‌లో వున్నాడు [illegible] ప్రధాన మంత్రి ఈ [illegible] దారినుంచి తిరుగుతున్నాడని తెలుస్తున్నది.

పశ్చిమ యూరప్ కూటమి

ఇటలీ, మధ్యప్రాచ్యాలలో రష్యా ఇంగ్లండుల ప్రచ్ఛన్న సంఘర్షణ

లండన్, మార్చి 6: గడచిన రెండువారాలుగా జెకోస్లోవేకియాలో జరిగిన సంఘటనలు, పశ్చిమ యూరప్ రాజ్యాలను మరింత సన్నిహితపరచినవనీ, పాశ్చాత్య యూరోపు సమితి నిర్మాణం విషయంపై బెల్జియమ్, నెదర్లాండ్స్, లక్సెంబర్గ్, బ్రిటన్, ఫ్రాన్సులు జరపుతున్న సంభాషణలు ఇంత శీఘ్రవేగంతో పురోగమించడానికి జెకోస్లోవేకియా రాజకీయ పరిణామాల ప్రేరణయే ప్రధానహేతువనీ, విమర్శకులు చెబుతున్నారు.

జెకోస్లోవేకియా రాజకీయ పరిణామాల ప్రభావంవల్ల, లండన్లో పశ్చిమజర్మనీ భవిష్యత్తువిషయమై జరుగుచున్న సమావేశానికి కూడా ప్రాధాన్యత వచ్చింది, పాశ్చాత్య యూరోపు సమితి నిర్మాణవిషయమై బ్రస్సెల్స్‌లో జరుగుతున్న సమావేశానికి పూర్వాధిక ప్రాధాన్యం లభించింది.

పాశ్చాత్య యూరోపియనుసమితి నిర్మాణం [illegible], పశ్చిమజర్మనీ భవిష్యత్తువిషయమై ఒక అంగీకారానికి రావడం ఆవశ్యం. మార్షల్ పథకం మార్చి 15వ తేదీన ప్రారంభం కానున్న దనాలోచనద్వారంతోనే, బ్రస్సెల్స్ సమావేశ ఫలితాలమీద ఆధారపడి ఉంటుంది. మార్చి 15 లోగా బ్రస్సెల్స్‌లో యూరోపు సమితికి పునాదులు వేయటం పూర్తి అయినట్లయితే మార్షల్ పథకంపై పారిస్‌లో జరిగే చర్చలకు పూర్వపుకంటె అధికమైన పశ్చిమ రాజ్యాల ప్రాధాన్యత లభిస్తుంది. బ్రస్సెల్స్‌లో సంభాషణలు అతి చురుకుగా సాగుతున్నవి; అప్పుడే, ఒడంబడిక యొక్క మసాయిదా కూడా తయారైనది.

అయితే, ఇంగ్లండు ఫ్రాన్సుల మసాయిదాకు బెనెలక్స్ దేశాలు తయారుచేసిన కొత్త మసాయిదా ఎంత సన్నిహితంగా ఉన్నది, ఏ విషయాలలో రెండు మసాయిదాలు భేదిస్తున్నవి అన్న అంశం ఇంకా స్పష్టంగా తెలియరాలేదు. ఎర్నెస్టు బెవిన్, జార్జి బిడాల్టులు రంగంలో ప్రవేశించిన తర్వాతనే ఒడంబడికమీద సంతకాలు జరుగుతవి అన్నది ఈ అంశంమీదనే ప్రధానంగా ఆధారపడి ఉంటుంది. జర్మనీని విభాగించవలెనా లేదా అన్నది ఇంకా తేల్చుకోకపోవడం పశ్చిమ యూరోప్ రాజ్యాల సమితి నిర్మాణానికి ప్రతిబంధకంగా ఉన్నదనీ, రష్యా ఒకవంక తన అధికారాన్ని వ్యాపింపజేసుకోవడానికి ప్రబలమైన ప్రయత్నాలు చేస్తూ ఉంటే, పాశ్చాత్య రాజ్యాలు ఇంకో తాము కలవవలెనా లేదా అన్న విషయాన్ని గురించే తర్జనభర్జనలు పడుతున్నవనీ, బ్రిటిష్ విదేశాంగ విధాన విమర్శకులు ఎత్తి పొడుస్తున్నారు.

ఇటలీలో ఏప్రిల్ 18న ప్రారంభం కానున్న ఎన్నికలకోసం కమ్యూనిస్టులు అప్పుడే ప్రచారం మొదలెట్టారు. అమెరికా పూర్వం ఇటలీకిచ్చిన వలసరాజ్యాలను ఇటలీ ధర్మకర్తృత్వానికి అప్పగించ కూడదని, అగ్రరాజ్యాలలో కలా ఒక్కటి లేచినా నిర్మూలమాటంగా వాదించింది. ఇటువంటి పరిస్థితిలో భవిష్యత్ ఇటలీ ప్రభుత్వం అగ్రరాజ్యాలలో ఎవ పక్షం వహిస్తుంది అన్న దానిమీద మధ్యప్రాచ్య రాజకీయాలు కొంతవరకు ఆధారపడి ఉంటవి. పాలస్తీనా విభజనను అమలు జరపడానికి అగ్రరాజ్యాలు వెనకాడుతున్నవని తేలిపోవడంతో, మధ్య ప్రాచ్య రాజకీయాలు మళ్లీ అయోమయావస్థలో పడవి. ఇటలీలో ఎన్నికలు పూర్తి అయేవరకూ ఈ సందిగ్ధావస్థ తీరదు.

గతవారంలో బ్రిటనుకు ఈ అంధకారంలో ఆశారేఖ ఒక్కటిమాత్రం గోచరించింది; ట్రాన్స్‌జోర్డాన్ ప్రభుత్వం సంధి షరతుల విషయమై మళ్లీ సంప్రదింపులు కొనసాగించడానికి అంగీకరించింది, అంటే బ్రిటిష్ ప్రభుత్వంతో తన సఖ్య సంబంధాలను తెగతెంపులు చేసుకోకుండా ఉండడానికి ట్రాన్స్‌జోర్డాన్ సమ్మతించిందన్నమాట.

సోషలిస్టుల నిర్ణయం

కటకం, మార్చి 6: కాంగ్రెసును విడనాడుటకు ఉత్కళ సోషలిస్టుపార్టీ నిర్ణయించింది. నాసిక్‌లో ఈనెల 19, 20 తేదీలలో జరుగు అఖిలభారత సోషలిస్టు మహాసభకూడా ఇదేరీతిగా నిర్ణయించాలని ఈ సమావేశం సూచించింది. కాంగ్రెసు నాయకుల ధనాపేక్ష గాంధి మహాత్ముని సూచనలకు విరుద్ధంగా ఉందని, కనుక ఇక సోషలిస్టులు కాంగ్రెసులో సాగించలేని ఆ కారణంగానే తమ రాష్ట్ర సంఘం ఇలా తీర్మానించిందని [illegible] సురేంద్రనాథ ద్వివేది ప్రకటించారు.

గాంధిజీ ఆధ్యాత్మిక సందేశం రికార్డు

కాంటర్బరీ డీన్ ప్రశంస

లండన్, మార్చి 6: 1931 సం॥ లో గాంధీమహాత్ముడు బ్రిటనుకు వెళ్లినప్పుడు ఇచ్చిన ఆధ్యాత్మిక సందేశాన్ని, కొలంబియా గ్రామఫోన్ కంపెనీవారు రికార్డు చేసి, ఈ వేళ అమ్మకానికి పెట్టారు. గాంధీమహాత్ముని జీవితంలో గ్రామఫోన్ రికార్డుకు ఎక్కిన సన్నివేశం ఇదే. సందేశానికి గాంధీజీ ఈ కింది ఉపోద్ఘాతాన్ని ఇచ్చాడు:

"భారత స్వాతంత్ర్య సమస్య కేవలం ఈ కొద్దికాలానికి మాత్రమే చెందినది కాని నేను చెప్పబోయే విషయాలుమాత్రం ఎంతో శాశ్వతమైనవని నా అభిప్రాయానికి తోస్తున్నది. నా జీవిత విశ్వాసాలలోని సారాంశమే ఆ విషయాలు."

కాంటర్బరీ డీన్ (మాగనేవు) డా॥ జాన్సన్ ఈ రికార్డునుగురించి వ్యాఖ్యానిస్తూ ఈ కిందివిధంగా అన్నాడు:

"గాంధీజీ ఉద్దేశ్యానుసారం, భగవంతుడంటే ఏమిటో ఈ రికార్డులో వివరించబడ్డది. గాంధీజీ భగవత్స్వరూపాన్ని ఎంతో సూక్ష్మంగా బోధించాడు. ఆ సందేశంలోని అద్వైతభావాలకు మరుగుపరిచేటంత సూక్ష్మంగా ఆయన వివరించాడు. ప్రాచ్య ప్రపంచంఅంతా ఆయన్ని అంతగా గౌరవించటానికి కారణభూతమైన ఉత్తమ విశ్వాసాలనూ, ఆశయాలనూ, గాంధీజీ లోకానికి కొద్దిగా కనపరిచాడు."

ఎలిజబెత్ రాకుమారి సాంఘిక జీవితం

నర్తనశాలలకు స్వస్తి చెప్పాలి: పత్రిక సలహా

లండన్, ఫిబ్రవరి 29: "ఎలిజబెత్ రాకుమారి సాంఘిక జీవితం ప్రస్తుతం మనని ఎదుర్కొంటున్న క్లిష్టపరిస్థితులకు ఏమాత్రం అనుగుణంగా లేదు, ప్రజాజీవితాన్ని గురించీ, తన బాధ్యతలను గురించీ ఆమె నర్తనశాలల్లో ఏమీ నేర్చుకోలేదు. కనుక ఆమె తన సలహాదార్లను తొలగించి, వస్త్రాలు నృత్యాలకు స్వస్తిచెప్పి, పొలాల్లోనూ, కర్మాగారాల్లోనూ పనిచేసే ప్రజల కష్టాలను పరిశీలించాలి." అని లండను పత్రిక 'సండే పిక్టోరియల్' ఈ వేళ ఘాటుగా వ్రాసింది.

సామాన్య బ్రిటిష్ సంఘంలో తాను ఒకసభ్యురాలినే అని ఆమె తెలుసుకోవాలంటే ఆమె ప్రజలతో కలిసిమెలిసి తిరగాలనీ, 8వ ఎడ్వర్డు యువరాజుగా వున్నప్పుడు లాయడ్ జార్జి సలహాతో ప్రజలతో కలిసి సంచరించి సామాజిక పరిజ్ఞానాన్ని సంపాదించాలనీ ఆ పత్రిక వ్రాసింది.

కాబోయే భర్త పూర్తిబాధ్యత రాకుమారి సలహాదారయిన డా॥ జరల్ డర్ [illegible] క్ బ్రాసింగ్, జాక్ కోల్విల్లేదనీ రాకుమారికి, ఆమె భర్త ఫిలిప్ విషయాలేమీ తెలియనీ, ఒక సమర్థుడైన సలహాదారు ఉండటం చాలా అవసరమనీ, ఆ పత్రిక వ్రాసింది. ఎ. యు. పి.

నూత్న రాజ్యాంగ పరిశీలన

సవరణల సూచింపు నిమిత్తమై కమిటీలు

అలహాబాదు మార్చి 6: అలహాబాదు జోను ప్రతినిధుల భారతీయ [illegible] వారు నూతన రాజ్యాంగ ముసాయిదాను పరిశీలించుటకై సన్నద్ధ కమిటీలు ఏర్పరిచిరి. ఈ ముసాయిదాలోని వేర్వేరు భాగములను పరిశీలించుటకై 7 సబ్‌కమిటీలను ఏర్పాటు చేసిరి. ఈ కమిటీలు తమ [illegible] సూచనలను పంపవలసిన తేదీని నిర్ణయించిరి.

రాజ్యాంగ పరిషత్తు [illegible] సమావేశమగుటకు పూర్వమే [illegible] మండలి [illegible] సవరణలను సూచించుచు పత్రికలలో ప్రకటించెదరు. లేదా రాజ్యాంగ పరిషత్తు సభ్యులైన సంఘసేవాసంఘ [illegible] సర్వరాధాని, జస్ [illegible] హీరీగార్లు [illegible] సవరణలను రాజ్యాంగపరిషత్తునందు ప్రతిపాదించుటకు [illegible] నేజబహదూర్ సప్రూగారి [illegible] చాలా [illegible] న్నదని చెప్పిరి.

హైదరాబాదు మజ్లిస్ నాయకుని ప్రలాపములు

ఇండియన్ యూనియను ప్రభుత్వంపై ధ్వజము

హైదరాబాదు, మార్చి 6: మహమ్మద్ ప్రవక్త జన్మదినోత్సవములు జరుపుటకై సమావేశమైన బ్రహ్మాండమైన ముస్లిమ్ జన సమూహమును సంబోధించి మజ్లిస్ ఇత్తెహాదుల్ ముస్లిమీన్ అధ్యక్షుడు సయ్యద్ కాసీమ్ రజ్వీగారిట్లు చెప్పిరి:—

స్వాతంత్ర్యము శిశు క్రీడ కాదు. దానికి రక్తబలి, త్యాగము అవసరము. మీరు భోగలాలసులై సుఖంగా పరిపాలన చేయవలెనని కోరేయెడల వెనుకటి తాతీమా ప్రభుత్వపు అంత్యదశను జ్ఞప్తికి తెచ్చుకొనవలసియుండును. ప్రభుత్వ పగ్గములను మీ చేతులలోనే వుంచుకొన సంకల్పించే యెడల మీరు కొరడాదెబ్బల జ్ఞాపకము తెచ్చుకొనవలెను!

హైదరాబాదు ఇండియన్ యూనియనులో చేరవలెనను కోర్కె కొత్తదికాదు అగస్టు 15 తేదీ పూర్వమునుంచి రకు గూడ [illegible] కోర్కె కోరబడెను కాని నేడు హైదరాబాదు కొంతమాత్రము కు [illegible] గారు [illegible] డెను. హైదరాబాదు ఇండియన్ యూనియనులో కలిసి [illegible] ము గాను [illegible] డెను. ఏనాటి వారి ప్రయత్నములు ఫలించలేదు. హైదరాబాదు ప్రజలు స్వతంత్ర సంస్థానముగా కృతనిశ్చయులైయుండుటచే హైదరాబాదు తన స్వాతంత్ర్యము ప్రకటించెను. కానీ గత అగస్టు 15 లగాయతు ఈ స్వతంత్రము గానున్నది ఇండియన్ యూనియను హైదరాబాదుతో ఒడంబడిక చేసికొనవలసినవారైరి. హైదరాబాదు ప్రజల సమ్మతము ఇండియన్ యూనియనులో చేరవలెననుకొనినప్పుడు మన మహమ్మదీయులు కోరక పోయిరి గనుక ఇప్పుడు వారు తమ ఎత్తులను మార్చుకొనిరి. సంస్థానములోనుండి వెలుపలనుండి వారు హైదరాబాదును బలహీనముచేయనారంభించిరి. సరిహద్దులందు దాడులుచేయ నారంభించిరి. పరోక్షముగ ఆర్థిక ఒత్తిడి తీసికొనివచ్చిరి. అప్పటికిగూడ ఇండియన్ యూనియను కోర్కెను హైదరాబాదు అంగీకరింప నప్పుడు, మహమ్మదీయులు ఉద్యమము నెదుర్కొన సిద్ధముగానున్నారని వారికి తెలిసినప్పుడు వారు తమ కోర్కెల నుపసంహరించుకొనిరి. కాని వార్తాపత్రికల ననుసరించి వారికోర్కెలు మరియొకరూపము దాల్చెను. మహమ్మదీయుల నన్ని వైపులనుండి నిరోధింపబడిన తలుపులను తెరవకుండ వారు ప్రవేశించు వీలు లేక పోగా దొడ్డిదారిగుండా ప్రవేశించు ఎత్తుల నారంభించిరి. హైదరాబాదు ప్రభుత్వము ప్రజలకు బాధ్యతాయుత ప్రభుత్వము నొసంగిన యెడల దీర్ఘకాల ఒడంబడిక చేసికొన ఇండియన్ యూనియన్ ఇప్పుడు వాగ్దానము చేయుచున్నది. దీర్ఘకాల ఒడంబడిక చేసికొనవలసిన అవశ్యకత యేమున్నది? ఇండియన్ యూనియను సంస్థాన అంతరంగిక వ్యవహారాలలో యెందుకు జోక్యము కలిగించుకొనవలెను!

బాధ్యతాయుత ప్రభుత్వము

ముస్లిములు ఇండియన్ యూనియనుకు అడ్డుగా నుండుటచేత, వారిని సంస్థానము నుండి తరిమివేయుటకు మెజారిటీ వారి కోర్కె కోరుచున్నారు. సంస్థానమునందలి మెజారిటీ ఈ కోర్కెకు తగువారు కాలేదు. సంస్థాన జనసంఖ్య ఒక కోటి 64 లక్షలు. వీరిలో నుండి 40 లక్షల నిమ్నజాతులను మినహాయింపవలెను. 10 లక్షల లింగాయతులను, క్రిస్టియనులు, సిక్కులు, పార్సీలు మున్నగు యితర మైనారిటీ లనుగూడ మినహాయింపవలెను. సంస్థానములో బాధ్యతాయుత ప్రభుత్వము కోరువారు 100కి 2½ వంతులుగానున్న బ్రాహ్మణులే. బ్రాహ్మణులుతప్ప మరెవ్వరు హైదరాబాదులో బాధ్యతాయుత ప్రభుత్వము కోరుటలేదు బాధ్యతాయుత ప్రభుత్వములో శాంతి యుండదని మీ అందరికి తెలిసియేయున్నది బాధ్యతాయుత ప్రభుత్వము [illegible] ఇండియన్ యూనియనులో ఏమి జరుగుచున్నదో మీ అందరికి తెలిసియేయున్నది. గత అగస్టు 15 తేదీన భారతదేశములో బాధ్యతాయుత ప్రభుత్వ మేర్పడగానే ప్రతిచోట రక్తపాతము జరిగెను. ఇండియన్ యూనియను రాజధానీనగరములో ముస్లిముల జీవితము దుర్భరమయ్యెను. కాని హైదరాబాదులో ప్రజలు శాంతియుతముగా జీవితము [illegible] నెరపుచున్నారు. [illegible] పరిశతులను వా [illegible] మామూలుగా [illegible] చేసికొనుచున్నారు. ఇండియన్ యూనియను ప్రధానికి, ఉప ప్రధానికి పైనికరక్షణ [illegible] యుండ హైదరాబాదులో జీవితము మామూలుగా జరుగుచున్నది. ఇట్టి రాష్ట్రమునకు మరలుటయే స్వాతంత్ర్యము కాదు, బాధ్యతాయుత ప్రభుత్వ [illegible] అర్థమైన యెడల హైదరాబాదు ప్రజలకు ఇట్టి స్వాతంత్ర్యము బాధ్యతాయుత ప్రభుత్వము యిష్టము లేదు.

[illegible] హైదరాబాదు వారికి తెలిసియున్నది. సంస్థానమునందలి హిందువులు తమ రక్షణ విషయమై ఆదుర్దా చెందవలదని కోరుచున్నాను. ఎందువల్లననగా వారిని రక్షించుటకు మహమ్మదీయులున్నారు. హైదరాబాదు స్వాతంత్ర్యమును గూడ మహమ్మదీయులు రక్షించెదరు. ఏ [illegible] కి [illegible] సుండవలసిన [illegible] మహమ్మదీయులను కోరుచున్నాను. 35 లక్షల ముస్లిములను వధించి ఇండియన్ యూనియను భారత యూనియనును ప్రవేశింపగోరే యెడల, ఇండియన్ యూనియను సంస్థానములోనికి ప్రవేశింపగానే ప్రతిచోట ఒక కోటి 64 లక్షల దేహములు తగులబడుచుండుటను వారు గాంచెదరని తెలిసికొనవలెను. తమ్ము గుండెనిబ్బరముతో మహమ్మదీయులు యితరులను వదలిపెట్టరు. దండయాత్ర చేసి వారు ఖూనీమాత్రమే పోరు చేసికొనవలెను. [illegible] దుర ముస్లిములను నాశనము చేయుట [illegible] కొరకు వారి నాశనము ఇండియా నుంచి 4½ కోట్ల ముస్లిములు సాను భూతిని, 10 కోట్ల పాకిస్థాను ముస్లిముల సానుభూతిని ప్రపంచమునందంతట గల మహమ్మదీయుల ప్రపంచమును రొక్కసానుభూతిని లక్ష్యపెట్టును. ఈ సానుభూతికి కారణమేమనగా, 700 సంవత్సరముల నుండి ప్రపంచములో నున్న ఇస్లామిక్ రాజ్యము ఒక్క హైదరాబాదే. హైదరాబాదు నాశమును చూచుట యెవ్వరు కోరరు.

[illegible] లగముగా యుద్ధమునకు రావలెనని నేను ఇండియన్ యూనియను నాయకులను హెచ్చరించుచున్నాను. యుద్ధము చేయుటయనగానే మొదట కాశ్మీరులో భారత ప్రభుత్వమునకు తెలిసియుండవలెను. ఇప్పుడు వారు తమదృష్టిని హైదరాబాదుపై మరలించెదరు కాక! [illegible] కాశ్మీరు సైన్యనాయకుడు సర్దార్ [illegible] జారీచేసిన ప్రకటనను మీరు చూచియేయుందురు. కాశ్మీరు ముస్లిములు తమ పోరాటమును రెండు రైఫిళ్ళు, పది [illegible] లతో ప్రారంభించి భగవత్కృపవల్ల విజయము గాంచినప్పుడు హైదరాబాదు ముస్లిములు యెందుకు వెనుకాడవలెను.

హైదరాబాదు ప్రధాని యూనియను ప్రభుత్వమునకు సమర్పించిన మెమొరాండమునందలి సూచనలు హైదరాబాదు స్వాతంత్ర్యమునకు భంగము కలిగించునని తలచెను. ఇండియను యూనియనులో చేరుట, బాధ్యతాయుత ప్రభుత్వము నెసంగుట— ఈ రెండువిషయములు మినహా ఇండియన్ యూనియనుతో హైదరాబాదు దీర్ఘకాల ఒడంబడిక చేసికొనుటకు సిద్ధముగానున్నది. ఇండియన్ యూనియను యట్టి ఒడంబడిక చేసికొనని యెడల ప్రస్తుత యథాతథ ఒడంబడిక వెంటనే రద్దు చేయవచ్చును. ఫలితము లేమైనను, వాని నెదుర్కొన హైదరాబాదు సిద్ధముగానున్నది. ఒడంబడిక చేసికొనుటకు హైదరాబాదు ప్రధాని ఢిల్లీ వెళ్ళియుండలేదు. ఇందు విషయమై ఉపక్రమణికగా చర్చలు జరుపుటకు వెళ్లెను. స్వామి రామానందతీర్థగారిని సులభముగా జయిలులో నేను చూచితినను వార్త సరికాదు."

అబ్దుల్లా ఉద్ఘాటన

(1-వ పేజీ తరువాయి)

పాకిస్థాన్‌యొక్క కొంచెం ఆభినమున్న వారు కూడా, దాస్యవిమోచకులం అని చెప్పుకొనేవ్వరు [illegible] జాతి [illegible] కుల రేకు [illegible] జరిపిన దోపిడీలు, గృహదహనాలు, స్త్రీ జనాపహరణ, మానభంగాలు వీటికి కర్తలు చూడాలి."

భద్రతాసమితిలో కాశ్మీర్ సమస్యపై చర్చ [illegible] ప్రస్తావిస్తూ అబ్దుల్లా [illegible]

"భద్రతాసమితిలో కాశ్మీర్ సమస్యపై జరిగే వ్యవహారాన్ని గురించి మనం [illegible] నిష్ప్రయోజనమైన వివరం లేదు [illegible] ఆశయాలని, [illegible] ప్రస్తుత [illegible] భద్రతా [illegible] పెద్ద [illegible] బ్రిటిష్ సాల [illegible] ఇంగ్లీషు [illegible] విదేశాలలో దుష్ప్రచారం [illegible]. ఈ దుష్ప్రచార ఫలితంగా, [illegible] హిందువులను [illegible] ముస్లిములను [illegible] హిందువులు [illegible] అనే [illegible] విదేశ ప్రజలలో [illegible] ఇక్కడ ఇండియా [illegible] కోట్ల [illegible] ముస్లిములు హిందువులతో [illegible] జీవిస్తున్నారని [illegible] ప్రపంచానికి తెలియజేసి, అపోహలను దురభిప్రాయాలను తొలగించాలి.

భద్రతాసమితికి వెళ్లిన మన ప్రతినిధివర్గం యీ విషయంలో చాలా [illegible] జయం పొందగలదని [illegible] కాశ్మీర్‌లో, హిందువులు, సిక్కులు, ముస్లిములు యింకా అన్యోన్యంగా జీవిస్తున్నారని, జాతీయ పోరాటానికి అన్ని సంఘాల వారూ సహకరిస్తున్నారని అంటూ నం[illegible] సమ్మతించరు ఇంకా ఇండియాలోకూడా నమ్మకపోయారు.

రాయల్ ఇండియన్ విమానదళం కాశ్మీర్‌యుద్ధంలో ప్రముఖపాత్రను నిర్వహించినందుకు, అబ్దుల్లా విశేషంగా ప్రశంసించాడు. రాయల్ ఇండియన్ విమానదళ ఉద్యోగులసభలో ఈ ప్రశంస చేస్తూ, కాశ్మీర్‌యుద్ధంలో రాయల్ ఇండియన్ విమానాల తోడ్పాటులేకుంటే, కాశ్మీర్ చరిత్రే యీనాటికి పూర్తిగా మారిపోయి ఉండేది అని షేక్ అబ్దుల్లా అన్నాడు. ప్రస్తుతం కాశ్మీర్‌లో జరుగుతున్నయుద్ధం పరస్పర విభిన్నములైన రెండు సిద్ధాంతాలమధ్య సాగుతున్న యుద్ధమేనని, అవి గాంధీ, జిన్నా, సిద్ధాంతాలేనని అబ్దుల్లా అన్నాడు. మతంయొక్క ద్వారా ప్రజాస్వామ్యతను చేకూర్చే సాధనగానూ కాశ్మీర్‌పై దాడిచేస్తున్న దుండగులదోపిడి వ్యాపారాలకి, హిందువులు, సిక్కులు, ముస్లిములు జాతి మత విచక్షణలేకుండా నరుకుతున్నారు. కాశ్మీర్‌పైకి దాడికి దుండగులను పురికొల్పడంద్వారా ఒక పెను భూతాన్ని పాకిస్థాన్ సృష్టించింది. ఈ పెనుభూతం చివరకు పాకిస్థానునే మ్రింగివేస్తుంది.

సంస్థాన ప్రధానిగా తన బాధ్యతలను స్వీకరించే నిమిత్తం షేక్ అబ్దుల్లా రేపు జమ్మూకు బయలుదేరి వెళుతున్నాడు. అక్కడనుంచి కాశ్మీరుకు బయలుదేరి వెళతాడు. ఒక వారంరోజుల్లోగా నూతన మంత్రివర్గాన్ని నిర్మించగలనని అబ్దుల్లా అనుకొంటున్నాడు.

మత సంఘాలనుగాని, సిద్ధాంతాలనుగాని ఆధారంగా తీసుకొని తన మంత్రివర్గాన్ని నిర్మించుకోవాలని ఉద్దేశించి అబ్దుల్లాకు లేదు. తన రాజకీయ పక్షంలో వివిధమత సంఘాలు, వివిధ సిద్ధాంతాలు ప్రాతినిధ్యం కల్గివున్నందున యేయంగర్వ పడుతున్నారు. నూతన మంత్రివర్గం నిర్మింపబడిన అనంతరం కాశ్మీర్ ప్రభుత్వవిధానమేమిటో స్పష్టపడుపబడగలదు.

"నవ కాశ్మీర్ నిర్మాణానికి కాశ్మీర్ జాతీయమహాసభ ప్రణాళిక వున్నది. నవ కాశ్మీర్ నిర్మాణానికి చేయబడు సూత్రాలపైనే మా ప్రభుత్వ విధానం ఆధారపడి వుంటుంది అని అబ్దుల్లా అన్నాడు.

16 ఏండ్ల కారాగారవాసానంతరం ఈ వారం విడుదలయైన జమ్మూ కాశ్మీర్ ముస్లిం మహాసభ అధ్యక్షుడు చౌదరి గులాం అబ్బాస్ మహమ్మదాలీ జిన్నాను కలుసుకొనే నిమిత్తం కరాచికి ప్రయాణమై వెడుతున్నారు. మార్గమధ్యంలో యివ్వాళ లాహోరులో దిగి పశ్చిమ పంజాబు ప్రధానిని కలుసుకొని మాట్లాడాడు.

తాను జైయిలులో ఉంటగా షేక్ అబ్దుల్లావచ్చి మూడు పర్యాయములు తనను కలుసుకొని కాశ్మీర్ విషయమై మాట్లాడాడని అబ్బాస్ వెల్లడించాడు. తిరిగి తలంపుగా అబ్బాస్ విడుదలకావడం, జిన్నాను కలుసుకోవడానికి ఆయన కరాచీకి పయనమై పోతు [illegible] చాలా ప్రధానంగా గణించబడుతున్నది.

షేక్ అబ్దుల్లా నాయకత్వాన సంస్థానంలో తాత్కాలిక బాధ్యతాయుత ప్రభుత్వాన్ని స్థాపించడానికి మహారాజా ప్రకటన [illegible] తో డివాన్ గోపాలస్వామి అయ్యంగార్, ఆయన సహోద్యోగులు రాజీనామానిచ్చినట్లు తెలుస్తున్నది.

సంస్థాన సైన్యాల సర్వసేనాధిపతిగా ఉన్న స్కాట్, కర్నల్ హీరానంద నాయకత్వం క్రింద [illegible] ఛరక [illegible] జరియామైన [illegible] రాతమాన్యాయి ఈ ప్రాంతంలో కర్నల్ హీరానంద సైనికస్థావరాన్ని నెలకొల్పాడు.

యూరి ప్రాంతంలో మన గస్తీదళ [illegible] సాయుధులైన సూడుచోట్లు దాడిచేశారు. శత్రు మంది సైనికులు చనిపోయినట్లు తెలిసింది. శత్రుమూకలు చేసిన యెదురుదాడిలో మనకొంతమంది హతమైనారు. మొత్తం యీ ఘర్షణలో ఇరవైమంది [illegible] చనిపోయారు.

[illegible] ప్రాంతంలో [illegible] ఇండి[illegible] విరోచుకు.

[illegible] విమానాలు ప్రజలకు [illegible] తిరుపతి [illegible] నుంచి [illegible] సూర శీరప్రాంతాలకు చేరవేశాయి.

జనగణమన గీతం సృష్టి పసిపిల్లలలోనే

డా॥ కజిన్స్ [illegible]

[illegible] మార్చి 6: డా॥ రవీంద్రనాథ్ టాగూర్ [illegible] వుస్తకం "జనగణమన" గీతాన్ని రచించి మొదటి [illegible] పాడాడు" అని తిరువాన్కూర్ [illegible] పరమైన [illegible] డా॥ జేమ్స్ కజిన్స్ [illegible] ఎక్కడ [illegible] మదనపల్లి [illegible] హి[illegible] బెసెంట్ [illegible] సూచించాడు.

కంట్రోల్సు తొలగిస్తే ప్రభుత్వానికి కోటిరూపాయిల ఆదాయం

కౌన్సిల్‌లో ఆహారశాఖామంత్రి ప్రకటన

చెన్నరాష్ట్ర కౌన్సిల్ బడ్జట్ చర్చ శనివారం సమాప్తమైంది. విమర్శలకు ఆర్థికమంత్రి గోపాలరెడ్డిగారు, విద్యామంత్రి అవినాశలింగం చెట్టిగారు, ఆహారమంత్రి డాక్టర్ రాజన్‌గారు, హోం మంత్రి డాక్టర్ సుబ్బరాయన్‌గారు సమాధానం ఇచ్చారు.

ఆహారపదార్థాల కంట్రోల్సును ఇంతలో పూర్తిగా తొలగించడం జరగదని డాక్టర్ రాజన్‌గారన్నారు. న్యాయవిచారణ, నిర్వాహణశాఖల విభజన ఈ సంవత్సరం మే మాసంలో జరగవచ్చునని డాక్టర్ సుబ్బరాయన్‌గారు వెల్లడించారు. మంత్రులు మాధవ మీనన్, డేనియల్ థామస్, కళా వెంకట్రావుగార్లు తమ తమ శాఖలపై జరిగిన విమర్శలకు సమాధానమిచ్చారు. తరువాత కౌన్సిల్ సమావేశం 19-వ తేదీ సాయంత్రం 3 గంటలకు వాయిదా వేయబడింది.

వ్యవసాయ మంత్రి శ్రీ కే. మాధవ మీనన్‌గారు అధికాహారోత్పత్తి ఉద్యమం ఫలితంగా 1946-47 లో ఆహారపంటలు పా[illegible]ముల విస్తీర్ణత 26.43 నుండి 27.63 మిలియన్ ఎకరములకు పెరిగినదనిరి. వరిపంటల విస్తీర్ణత 10.20 నుండి 10.93 మిలియన్ ఎకరములవరకు హెచ్చినది. ఎరువులసప్లయి మితంగానున్నది.

ఇండియా ప్రభుత్వం మనరాష్ట్రానికి కొన్ని వ్యవసాయ పరికరాలు యిచ్చియున్నది. వీటిని సమానంగా పంచవలసియున్నదనిరి.

ఆహారమంత్రి జవాబు

ఆహారమంత్రి డా॥ రాజన్‌గారు కంట్రోల్సు తొలగింపుగూర్చి ప్రస్తావిస్తూ ప్రభుత్వకంట్రోల్సు తొలగించి ఆహారశాఖ రద్దుచేసివేస్తే ఒకకోటిరూపాయలు ప్రభుత్వానికి ఆదాయం కలుగుననిరి. ప్రభుత్వంవారు ఆహారపదార్థములమీద కంట్రోల్సు తీసివేసినప్పటికీ ఆహారవిషయంలో ప్రజలయెడ బాధ్యతనుమాత్రం వదులుకోలేదు. మన రాజధానిలో అమలుపెట్టిన రేషనింగు ధాన్యసేకరణ పద్ధతులు విదేశీయుల మన్ననలకుకూడా పాత్రమైనది. కాని కంట్రోల్సు తొలగించుటకు సమయం వచ్చింది. కంట్రోల్సును సంపూర్ణంగా తొలగించేముందుగా సామాన్యవర్తకపుపద్ధతిని యేర్పరుచుటకు ప్రభుత్వం తలపెట్టినది. ఈ మార్పు క్రమక్రమంగానే జరగవలెను. ధరలు సామాన్య ప్రజల అందుబాటులో నుండగలవని ప్రభుత్వం హామీ యివ్వజాలదు. ఆహారధాన్యాలు దొరకగల జిల్లాలలో ప్రజలు తమకు కావలసిన సరుకును కొనవీలువున్నట్లు చేయటానికి కంట్రోల్సు తొలగించడమైనది.

ప్రభుత్వంవారిప్పుడు జిల్లాలలో సేకరిస్తున్న ధాన్యము బయటనుండి వచ్చే ధాన్యమునంతా నిలవచేసి యుంచబడును. ప్రస్తుతము గల కొత్తపంటల ధాన్యమంతా రాష్ట్రంలో కొన్ని మాసాలలో తప్పక తీరిపోవును. మన రాజధానిలో ఆహారోత్పత్తి 10½ లక్షల టన్నులలోటు ఏర్పడియున్నందున యిప్పటి పంటల ధాన్యం అయిపోగానే తప్పక క్షామస్థితి ఏర్పడవచ్చు. అటిస్థితి ఏర్పడితే, ఉత్పత్తిదార్లు కానట్టి వారును బీదసాదలును ఆహారము లేక మాడిపోకుండా చూచుటకు ప్రభుత్వం యిపుడు ధాన్యమునంతా సాధ్యమైనంతవరకు నిలవ చేస్తున్నది. క్షామపరిస్థితి ఎక్కడైనా కలిగితే ప్రభుత్వంవారు ఆ ప్రాంతాలలో అంగళ్లుపెట్టి యీ నిలవలోనుండి ధాన్యం సరస[illegible] అమ్మటానికి ఏర్పాట్లుచేయగలరు.

కంట్రోల్సు ఎత్తివేసిన జిల్లాలలో పరిస్థితి బాగుగానేయున్నదనియు ప్రజలు ఆహారవిషయంలో సర్దుకొంటున్నారనియు, ప్రస్తుతానికి ఎక్కడనూ తీవ్రమైన కొరత కలుగలేదనియు కలెక్టర్లనుండి నివేదికలు అందుచున్నవి. ఈ సమాచారములు గల నివేదికలను ప్రభుత్వంవారు ప్రతివారమూ తెప్పించుకొంటూ రాష్ట్రంలో ఆహారస్థితి గమనించగలరు.

ఇప్పటికే తూర్పు పశ్చిమ గోదావరులు, కృష్ణా, గుంటూరు, నెల్లూరు, తంజావూరు జిల్లాలలో పూర్తిగా రేషను తొలగినది. లోటుజిల్లాలలో మలబారు, నీలగిరులు తప్ప తక్కినవాటిలో రూరల్ రేషనింగు తొలగెను. ఈ జిల్లాలలో కొన్ని మునిసిపాలిటీలలో మాత్రం రేషనుపద్ధతి ఉన్నది. మునిసిపాలిటీలలోకూడా రేషను ఎత్తివేయాలని చాలా విజ్ఞాపనలు వస్తూ ఉన్నందున కడప, ప్రొద్దుటూరు, శ్రీరంగం మొదలగు కొన్ని మునిసిపాలిటీలలో కూడా రేషను ఎత్తివేయుటకు ప్రభుత్వం నిశ్చయించినది.

ఎప్పటికైనా మనదేశం ఆహారవిషయమున లోటుదేశమగుటవల్ల అధికాహారోత్పత్తి జరిగే వరకు యీ కష్టాలు ఉండితీరుతుండి [?] గనుక మనము ముఖ్యంగా అధికాహారోత్పత్తికి విశేషంగా కృషిచేసి ప్రయత్నించి స్వయంపోషకం కావటానికి చలపెట్టవలెను. ప్రస్తుత ఆహారధాన్యములలో టును యితర ఆహారవస్తువులతో నైనా భర్తీచేసుకోవలసియున్నది. క్షామసమయములలో ప్రజలకు యేమీ తినటకు లేక ఆకలితో మాండేబదులు కూరలకు అనుమయంలో [?] అరుడొన్నం దియ్యమైనా యిచ్చుట మేలనే అభిప్రాయంతో ప్రభుత్వంవారిప్పుడు ధాన్యమును నిలవచేస్తున్నారనియు ఉత్పత్తిదార్లు యితర ప్రజలు ప్రభుత్వానికి ఈ విషయంలో గత సంవత్సరం సహకరించి ఉన్నధాన్యమంతా యిచ్చి యేవిధంగా గడ్డుపరిస్థితిని దాటించగలిగారో ఆదేరీతిని యీసంవత్సరంకూడా సహకరించి తోడ్పడగలరని తాను ఆశిస్తున్నాననిరి.

ఆర్. యస్. యస్. డిటిన్యూల విడుదల

హోంమంత్రి డా॥ సుబ్బరాయన్‌గారు మాట్లాడుతూ ప్రభుత్వంవారు ఆర్. యస్. యస్. నిర్బంధితుల కేసులను పరిశీలిస్తున్నారనియు చాలామందిని విడుదలచేయ సాధ్యపడవచ్చునని ఆశిస్తున్నాననిరి. కోర్టులో నేరవిచారణ జరిగిన తరువాతే ఎవరైనా శిక్షించవలసియుండునని మహాత్ముని డా॥ జాన్‌సన్ కూడ ఆమోదించేవాడనేననియు ఆ కారణంబట్టే ఆ డిటిన్యూల కేసులవిషయంలో పునరాలోచన చేయుటకు ప్రభుత్వం పూనియున్నదనిరి. అవసరమని తోచితే తప్ప ఎవరినీ నిర్బంధంలో ఉంచేఉద్దేశ్యం ప్రభుత్వానికి ఏమాత్రం లేదు. దేశంలో విషాదసంఘటనము జరిగి మనము లోకోత్తరపురుషుని గోల్పోవడం సంభవించినందువనే ఆ కుట్రతో సంబంధంకలిగి మలినమయినచేతులు కలవారెవరైనా ఉన్నారా అనేసంగతిని తెలుసుకొనుటకే యీ జాగ్రత్తచర్యలు తీసుకోవలసివచ్చిన దనిరి.

హోంగార్డులు

హోంగార్డులలో యే ప్రత్యేకకులంవారినైనా చేర్చుకోకూడదని ప్రభుత్వా[?] లేదు. ఎన్ని కులాలవారిని చేర్చుకోవాలో ఉద్దేశ్యం ప్రభుత్వానికి వున్నది. అయితే నైజాం సరిహద్దులలోగల కొన్ని జిల్లాలలో ప్రజలు చాలా ఆందోళనపడుచుండటచేత అక్కడ సంచారిలో [?] హోంగార్డులలో హిందువులు కానివారిని చేర్చుకోవడమా లేదా అనే విషయమును కొంత విమర్శగా ఆలోచించవలసియున్నది. ఇదితప్ప ప్రత్యేక పోలీసులలోగాని హోంగార్డులలోగాని అన్నికులాలవారిని చేర్చుకొనే విషయంలో ఆక్షేపణ లేదు.

నైజాం సరిహద్దు సంఘటనలగూర్చి ప్రస్తావిస్తూ నైజాం సరిహద్దుజిల్లాల ప్రజలు ప్రస్తుతానికి పరిస్థితులేలేవని గానున్నా అందోళనము చెందకుండా కొంతవిశ్వాసము కలిగియుండవలెననిరి. నైజాం సరిహద్దుజిల్లాలైన వరంగల్ నలగొండ జిల్లాలలో సివిల్ పరిపాలనయున్నట్టే తోచదు. పగటివేళ ఇత్తెహాదుల్ ముస్లిమీన్ వారివల్ల బాధ, రాత్రిపూట కమ్యూనిస్టు స్మోహితుల [?] వల్ల కష్టము అక్కడి ప్రజలకు కలుగుచున్నది. ఈ విషయములగూర్చి మన ప్రభుత్వం నైజామునకు వ్రాసియున్నది. కాని యింకవరకు బదులులేదు. నైజాం ప్రభుత్వానికి ఇండియా ప్రభుత్వానికి యీ విషయంలో రాయబారాలయింకా సాగుచున్నవి గాన రాష్ట్రియప్రభుత్వంవారు పై రాయబారాలను యేవిధంగాకూడా భంగం కలగనట్లు చేయుట తొందరపడి ఏవిధమైన చర్యగాని తీసుకొనేందుకు వీల్లేకున్నది. గనుక వెంటనే రాయబారాలఫలితాలు తెలిసేవరకు మనము ఎంతోజాగ్రత్తతో సరిహద్దు జిల్లాల ప్రజలకు సాధ్యమైనంతవరకు అవసరమైన రక్షణ నొసగుటకై సాయుధరిజర్వులు, నవాబాదళాలు బలపరచగలమనిరి.

ఆంధ్రరాష్ట్రసమస్య

ఆంధ్రరాష్ట్ర సమస్యగూర్చి మాట్లాడుతూ యిటీవల ప్రచురణమైన భారత చిత్తురాజ్యాంగమున షెడ్యూళ్లలో ఆంధ్ర రాష్ట్రంపేరు చేర్కొనబడని సంగతి నిజమే యనియు, కాని షెడ్యూలు వివరణయందుమాత్రం ఆంధ్రరాష్ట్రము మున్నగు భాషారాష్ట్రాల నిర్మాణముగూర్చి ఆలోచించి సరిహద్దులను నిర్ణయించే కమిటీలు సాధ్యమయినంత తొందరగా ఏర్పాటు చేయవలెననియు, భారత రాజ్యాంగం అమలులో వచ్చేసమయమున కొత్తరాష్ట్రాలలో ఏవి సాధ్యమో వాటిని స్థాపించవచ్చుననియు సూచింపబడియున్నదనిరి. ఆ సరిహద్దు నిర్ణయకమిషను వచ్చేటప్పుడు మదరాసు ప్రభుత్వంకూడా తమ అభిప్రాయాలను తెలుపగలదు. రాష్ట్రనిర్మాణమును నిశ్చయించు అధికారం ఇండియా ప్రభుత్వానికి కలదు. నిష్పాక్షికమైన జడ్జీలుగల సరిహద్దు కమిషను ఎదుట ఆంధ్ర స్నేహితులును శ్రీ ముత్తురంగ మొదలియారును తమ అభిప్రాయాలను తెలుపుకోవచ్చునుగాని ఈసభ యిపుడు ఒకరితోనొకరు వాగ్వాదం చేయుటవల్ల ప్రయోజనం ఉండదనిరి.

న్యాయ కార్యశాఖల విభజన త్వరలో జరుగును

శ్రీ ప్రకాశం ప్రభుత్వం సమయంలో ఏర్పడిన కమిటీ చేసిన సిఫార్సుల ననుసరించి న్యాయ కార్యశాఖల విభజనను అమలులో పెట్టటానికే ప్రభుత్వం నిశ్చయించియున్నదనియు, ఆ విభజనవల్ల ప్రభుత్వానికి పాలుకు మూడు లక్షల రూపాయల కంటే ఎక్కువ వ్యయమంపట్టని కారణమున ఆ కార్యము రాబోవు ఏప్రిలు ఆఖరులో నైనా లేదా మే మాసము ప్రారంభంలో నైనా కొనసాగించడ మగుననిరి.

వెనుకటి ప్రధాన న్యాయమూర్తి, యిప్పటి ప్రధాన న్యాయమూర్తి న్యాయమూర్తుల నియామకంగూర్చి చేసిన ప్రసంగాలలో పరిపాలనాధికారుల జోక్యంలేదని కొన్నిసార్లు చెప్పియున్నారు. న్యాయమూర్తులంతరిగా న్యాయపరిపాలన చేయాలంటే వారు స్వతంత్రులుగానే సంచవలెను. ఆ విషయమున ఎవరికి ఆక్షేపణలేదు. అయితే న్యాయమూర్తులు రాజ్యాంగకంటే గొప్పవారనిగాని సర్వస్వతంత్రులనిగాని వారు భావించేటట్లయితే ఆక్షేపించవలసియే యుండుననిరి. పోలీసులు ప్రజాసేవకులని భావంతో వర్తించవలెననిదిగ గవర్నరుగారినుండి క్రిందివారలందరు పదేపదే బోధిస్తున్నారు. ఆ రీతిగా వారు నడుచుకోటానికి ప్రయత్నిస్తారనే నేను విశ్వసిస్తున్నాను. కాని పోలీసువారు అనేక కష్టమైన స్థితిగతులలో పని చేయువారు, కావున వారిని ప్రజలు కూడా సుహృద్భావంతో చూడవలెనని విన్నవించిరి.

మోటారుట్రాన్సుపోర్టు మంత్రి డేనియలు థామస్‌గారు విమర్శలకు బదులు చెబుతూ ప్రభుత్వం మోటారుబస్సులను కొందరు సభ్యులు విమర్శించినట్లు ఎక్కువ ధరకు కొనలేదనియు డీలరు తెలిపిన ధరకంటే తక్కువ ధరకే యివ్వబడినవనియు పలికిరి. మోటారు రవాణాసర్వీసులను రాష్ట్రమంతట జాతీయమొనర్చి ప్రజలకు సౌఖ్యమైన ప్రయాణ వసతులు కలుగజేయుటకే మోటారువాహన చట్టమును సవరించి తగుమైన అధికారమును ప్రభుత్వం తీసుకొన్నదనియు, వెనుకటి సర్వీసుల వారికి ముందుగా నోటీసు యిచ్చే ఆ మార్గాలను ప్రభుత్వం తీసుకొంటున్నదనియు వారలబండ్లను తీసుకొన్నట్టయితే సరియైన పరిహారం యివ్వడమగుననియు చెప్పిరి. మద్యనిషేధము సంపూర్ణంగా అమలుచేస్తే ప్రజలు క్షేమమని తలచే పెద్దఆదాయమును ప్రభుత్వం వదులుకోటానికి సిద్ధపడినదని కూడా అన్నారు.

కాంగ్రెసు నిర్మాణ కార్యక్రమం

ఆర్థికమంత్రి శ్రీ గోపాలరెడ్డిగారు సభ్యులుచేసిన పలువిమర్శలకు యితర మంత్రులు కూడా జవాబు చెప్పేరందువల్ల తనకుసులభమైనదనిరి. సభ్యులసహకారంతో తమ నిరోధకవర్గాలవారి అభిప్రాయాలను ప్రతిబింబింపజేసే విమర్శలను చేసినందుకు కృతజ్ఞత తెలిపిరి.

గ్రామపునరుద్ధరణ ముఖాదీ, మద్యనిషేధము హరిజనాభివృద్ధి ప్రాథమికవిద్య మొదలగు నిర్మాణ కార్యక్రమములకే ఈ బడ్జెటు ప్రాముఖ్యం యిచ్చినదనియు మద్యనిషేధంవల్ల ఏర్పడిన గొప్ప లోటువల్ల యితర అభివృద్ధి పనులకు కొంత అడ్డుకలిగినది. అక్టోబరు 2 వ తేదీనాటితో మన రాజధానిలో పూర్తిగా మద్యనిషేధం అమలులో వచ్చి దేశం మొత్తంమీద మదరాసు రాజధానియే యీ కార్యం ప్రథమముగా జరిపెనను ఖ్యాతిరాగలదనియు నుడివిరి. కాంగ్రెస్ సోషలిస్టు భావాలతో కూడిన సంస్థయేయనియు, మంత్రివర్గంలో పెట్టుబడిదార్లని చెప్పదగినవారెవరూ లేరనియు, హరిజన నాయకులు తమ సంఘంవారికి ప్రతి విషయంలో ప్రత్యేక హక్కులు కావాలని పదేపదే అనడం వినుచున్నాము. అంటరాని తనము నిర్మూలించి సలతు ప్రవేశాధికారము వారికి కల్పించి యితర కులాలవారితోపాటు వారినీకూడా సమానులుగా చేయడం జరిగినది. ఇకమీద కూడా వారికి ప్రత్యేకహక్కులు కావాలని వారు కోరడం బాగాలేదు. ఇతర వెనుకబడ జాతులతోపాటు వారుకూడా తమ అభివృద్ధికి స్వయంగానే పాటుపడవలెననిరి.

రామపాదసాగరు ప్రాజెక్టు

రిజర్వుఫండునుండి ధనమును తీసుకొనడం గూర్చి కొందరుసభ్యులు విమర్శలు చేసియున్నారు. ప్రభుత్వం యీసాలులో రూ. 255 లక్షలు రిజర్వునిధికి చేర్చకలిగినది. ఆవిధంగా ఆనిధిలో డబ్బును చేర్చుటకు ఎప్పుడు హక్కు ఉన్నదో అవసరమైనపుడు దాని నుంచి తీసుకొనేందుకు కూడా హక్కు ఉన్నదనిరి. అధికాహారోత్పత్తి కార్యము ప్రధాన మగుటవల్ల సాధ్యమయినంతవరకు యిరిగేషనుపనులు దానివల్ల ప్రభుత్వానికి లాభం ఉండినాసరే లేకపోయినాసరే నిర్వహించుటకు ప్రభుత్వం పూనుకొనును.

రామపాదసాగరుకట్టి ప్రాజెక్టులో పలుసమస్యలు విషయాలు విమర్శగా యింకా ఆలోచించలేదు కావున దాని నిర్మాణము వెన్వెంటనే ప్రభుత్వం తీసుకోలేదు. ఏయేజిల్లాలలో ఎంతభూమును ఆ జలములో మునిగిపోవుననే సంగతిని అసలు ఆలోచనకే యింకా తీసుకోలేదు. ఈ వివరాలన్నీ తెలిసికయుండే వని యే వినంగా ప్రారంభించేము వీలునా. ఈ విషయంలో ఎవరు తొందరపెట్టినాసరే నా మనస్సుకు సర్వసంగతులు తెలిసి దానివల్ల కలుగగల ఆదాయము ప్రయోజనము మున్నగు వివరాలు కొంతవరకయినా నికరముగా తేలకపోతే యీ విషయంలో తాను ఒక అడుగైనా ముందుకు వేయజాలననిరి.

యస్. జి. ఓ. ల సమ్మెగూర్చి ప్రస్తావిస్తూ అది జరిగినందుకు విచారం తెలిపి యికమీదనైనా ప్రభుత్వోద్యోగులను మరొకరి వర్తిస్తూ మేర్పడిభక్తి విశ్వాసములతో పనిచేసినట్లయితే ప్రభుత్వంవారు యస్. జి. ఓ. లమీద తీసుకొన్న కఠిన చర్యలను ఉపసంహరించి బహుశా సమ్మెకాలపు జీతాలనుకూడా యిచ్చివేయుట జరుగననిరి. సభ్యులందరు సద్భావంతో తెలిపిన అంశాలన్నీ ఆయాశాఖలవారు పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకోవడమగుననిరి.

అధ్యక్షులు సభలో ఉన్నత స్థాయిని సభ్యులు చూపజేసినందుకు అభినందించి కౌన్సిలును మార్చి 19 వ తేదీ మధ్యాహ్నం 3 గంటలకు వాయిదా వేసిరి.

రాష్ట్రంలో వయోజన విద్యావ్యాప్తి పథకాలు: ప్రభుత్వాలోచనలో ఉన్నట్లు అవినాశలింగం చెట్టిగారి ప్రకటన

శనివారం ఉపహారానంతరం కౌన్సిలుసభ తిరిగి సమావేశమైనపుడు విద్యామంత్రి శ్రీ టి. అవినాశలింగంగారు బడ్జెటువిమర్శలకు యీవిధంగా ప్రత్యుత్తర మొసంగిరి.

రాష్ట్రంలో ప్రతియేడూ పట్టభద్రులయ్యే విద్యార్థులు విద్యార్థినులందరికీ కాలేజీలలో స్థానమొసంగడం కష్టసాధ్యం. 1941-42 సంలో కళాశాలలలో ప్రవేశం పొందిన విద్యార్థుల సంఖ్య 21118. కాని 1946-47 లో 38590 మందికి స్థానాలు లభించాయి. ప్రభుత్వం దీనికంటే ఎక్కువేమీ చేయగలదు? కళాశాలల సంఖ్య 77 నుండి 105 వరకు పెరిగెను. 1942 లో రెండు ఇంజనీరింగు కాలేజీలు మాత్రం ఉండినవి. 1947 లో ఇంజనీరింగు కాలేజీలు టెక్నాలజికల్ కాలేజీలు కలిసి మొత్తం 7 అయినవి. విద్యార్థుల సంఖ్య 425 నుండి 1208 వరకు పెరిగినది. అనంతపురం, కోయంబత్తూరులందలి ఇంజనీరింగు కాలేజీలను శాశ్వతమొనర్చుటకు యత్నిస్తున్నాము. ఇప్పుడు కాలేజీలలో చేర్చుకొనబడిన విద్యార్థులలో 4178 బ్రాహ్మణులు, బ్రాహ్మణేతరులు 6053, ముస్లిములు 630, క్రైస్తవులు ఆంగ్లో ఇండియనులు 1340, హరిజనులు 275 మంది కలరు. దీన్నిబట్టి ఏదైనా ప్రత్యేక కులాలవారికి పక్షపాతం చూపబడినదాయని సభ్యులను ప్రశ్నిస్తున్నాను. భారత ఆశయాలు మనయువకుల మనస్సులలో నాటుకట్టుచేసి వారిని శక్తిసామర్థ్యములుగల ఉత్తమ ప్రజలుగా నొనర్చుటకు ప్రాథమిక విద్యావిధానమే మంచిదని యెంచి ప్రభుత్వం దానిని అమలుపరుస్తున్నది. నాలుగవ కడం ప్రవేశపెట్టినంతమాత్రం అది ప్రాథమికవిద్య కాజాలదు.

కొత్త పాఠశాలలు కళాశాలలు స్థాపించేనిమిత్తం డబ్బు సహాయ మొసంగుటకు కలపురుషులు [?] ముందుకు వచ్చినందుకు వారిని నేను మెచ్చుకొంటున్నాను. కావలసినన్ని విద్యాసంస్థలు లేనందువల్ల [illegible] తగ్గించుటకు ప్ర[illegible] చాలా అతురతతో నున్నాను. ఆరి[illegible]లోచించవలసియున్నది. డబ్బు [illegible]లసివస్తే ప్రభుత్వం ఋణము తీసుకోవచ్చునని కొందరుసభ్యులు సూచించినారు. కాని ఆపద్ధతిద్వారా ప్రభుత్వపుధనాగారము వృద్ధియగునని వారు తలంచడం పొరపాటు. దానికికూడా మితము లేకపోలేదు. అయినప్పటికీ ఆ సూచనను ప్రభుత్వం ఆలోచించగలదు.

వయోజనవిద్య ఫలితములు గూర్చి ప్రభుత్వానికి సంతృప్తిలేదు. నిరక్షరాస్యతను బాగా నిర్మూలింపజేసి వయోజన విద్యను వృద్ధిపరచుటకు స్కీము ఆలోచనలో నున్నది. ఇందుకు ఉపాధ్యాయులకు తర్ఫీదు నొసంగవలసియున్నది. అవసరమైనచో యీ బడ్జెటులో కొంతసైకం [?] ప్రత్యేకించియున్నాము.

ప్రత్యేకకులాలకు ప్రత్యేక కళాశాలలుండవలసిన అవసరం కన్పించదు. ముస్లిములకు విద్యావసతులు కల్పించుట అవశ్యకమైననూ అట్టివి యితరులతోపాటు వారికికూడా అన్ని విద్యాసంస్థలలో కల్పించుటయే కనుక గాని ముస్లిములకని ప్రత్యేక సంస్థలు నిర్వహించడం మాత్రం ప్రభుత్వం అభిమతంకాదు.

విద్యావ్యాప్తికై ప్రభుత్వంవద్ద గల కొద్ది ధనముతో ప్రజలకు సాధ్యమైనంత మేలుచేకూర్చుటకే ప్రభుత్వం ప్రయత్నిస్తున్నదనిరి.

అఖిలభారత పొగాకు రైతులసభ

[1-వ పేజీ తరువాయి]

రైతులు కోరినంత బొగ్గును ప్రభుత్వము సరఫరా చేయలేకపోవుచున్నది. ఈ విషయంలో ప్రభుత్వము శ్రద్ధవహించును. పొగాకుపంట అభివృద్ధికి అనుగుణమైన అనురమైన ఎరువులను తయారుచేయించి సరఫరా చేయుటకు ప్రభుత్వము ప్రయత్నించును. పొగాకుకు గిట్టుబాటగు ధరని నిర్ణయించు విషయములో పొగాకు మార్కెటింగు సలహాదారులుకూడ ఆలోచించుచుండిరి. పొగాకుధరను నిర్ణయించుటలో ప్రస్తుతము అనేక కష్టముల నెదుర్కొనవలసి యున్నది. ఇతరదేశముల మార్కెట్లు మనసరుకును ఏ ధరలకుకొనునో గ్రహించి వాటిపైన పొగాకుధరలను నిర్ణయించవలసి యున్నది. అందువలనను పొగాకుకు ఏ దేశపు మార్కెట్లలో లాభదాయకమైన ధరలువచ్చునో ఆలోచించుకొని ఆదేశాలతో యీ విషయమై ఒక ఒప్పందము చేసుకొనవలసియున్నది. అప్పుడే మనకు మంచిధరలు రాగలవు. ఇందుకు ప్రభుత్వము ప్రయత్నించుచున్నది. చిన్నచిన్న పొగాకు ఉత్పత్తిదార్లకు లాభదాయకముగా సండురుగాను పొగాకు ఉత్పత్తిదార్ల సహకార సంఘముల నేర్పాటుచేయవలెనన్న మహాసభ సూచనయొక్క ప్రాముఖ్యమును ప్రభుత్వము గ్రహించి ఈ విషయమై రాష్ట్రప్రభుత్వములకు ఉత్తరువులు జారీచేసినది. పొగాకునుండి పనికిరాని దుంప, కాడ, మొదలగువాటిని ఉపయోగించు మార్గములనన్వేషణ జరుగుచున్నది. ఈ విషయమై ఆంధ్ర విశ్వకళాశాలలో నిఒక ఆచార్యుడు పరిశోధన చేయుచుండెను. విదేశ కంపెనీలు పొగాకు వ్యాపారమును చావ్యవసు [?] తీసుకొని అదనపు లాభములను గడించుచున్నారను మహాసభ సూచన నిజమైనచో ఈ విషయమై తగిన వివరములను సేకరించవలసినదని నేను శ్రీ గొర్లను కోరియుంటిని. ఆ వివరములు చేరగానే అందుపై నా సూచనలను కేంద్ర ప్రభుత్వమునకు అందజేసెదను. మొత్తముమీద రైతుకు గిట్టుబాటగు ధరను రాబట్టుటకు ప్రభుత్వము ప్రయత్నించును. పొగాకుపన్ను విధించుటవలన వచ్చు ఆదాయమును అంతయు ఉత్పత్తిదారులకు సౌకర్యములు కలిగించుటలో వినియోగించుట సాధ్యముకాదు. అయితే కొంతవరకు ఉత్పత్తిదారులకు వినియోగించుటకు ప్రభుత్వము ప్రయత్నించును. మేలురకపు పొగాకును ఉత్పత్తిచేయుటకు మార్గములను అన్వేషించుటకు గాను ప్రభుత్వము యిద్దరు నిపుణులను విదేశములకు పంపినది. త్వరలో యింకను కొంతమందిని పంపుటకు ప్రయత్నించుచున్నది. తక్కువరకపు పొగాకు చైనా, జావా, బర్మా మొదలగు దేశములకు ఎగుమతి చేసి ఆ దేశములలో మనకు అవసరమగు వస్తువులను వస్తుమార్పిడి పద్ధతివలన దిగుమతి చేయించవలెనన్న మహాసభ సూచనను అభినందించుచున్నాను. ఈ సూచనలను వాణిజ్యమంత్రికి అందజేసిన యెడల తగుచర్య తీసికొనగలరు.

అధ్యక్షోపన్యాసము

మహాసభకు అధ్యక్షతవహించిన శ్రీ గోగినేని లక్ష్మీనారాయణగారిట్లు ఉపన్యసించిరి.

"పొగాకు ఉత్పత్తిదారులు ప్రస్తుతం తమ కష్టంతోకూడ గిట్టుబాటుకాని విధమున [illegible] యున్నారు. ఇతర ఆహారపదార్థములను ఉత్పత్తిచేస్తే వచ్చే ఆదాయముకన్న పొగాకు ఉత్పత్తి చేసినందువల్ల ఎక్కువ ఆదాయము వచ్చునట్లు ఐ. ఎల్. టి. డి. మొదలగు విదేశ వ్యాపారస్థులు ధరలందుంచి, రైతులను ప్రథమమున ప్రోత్సాహపరచిరి. దానితో రైతులు పొగాకును ఉత్పత్తిచేసి దానినుండి వచ్చు ఆదాయములో యితర అవసరములను తీర్చుకొనుట ప్రారంభించిరి. ఆహారపదార్థములు పుష్కలముగాని భూములు పొగాకు పుష్కలముకి ప్రత్యేకంగా పనికివచ్చుట కూడ కొందరు రైతులు పొగాకునే పుష్కలముగా ఉత్పత్తిచేయుటకు దోహదమిచ్చినది. ఈవిధంగా రైతులు పొగాకును విరివిగా ఉత్పత్తిచేయుట ప్రారంభించినతర్వాత విదేశకంపెనీవారు రైతుకు నష్టముకలుగు విధంగా ధరలను నిర్ణయించుటకు ప్రారంభించిరి. రైతులు తమ సరకును గిట్టుబాటైన ధరకు విక్రయించుటకు వేరే మార్కెట్లు లేక పోవుటవలన విదేశకంపెనీలపైనే విధిగా ఆధారపడవలసివచ్చినది. విదేశ కంపెనీలు రైతుల [illegible] ఆదనుగాగొని తమకు అమిత లాభము వచ్చునట్లు రైతులకు పూర్తి నష్టము వచ్చునట్లు ధరలను తగ్గించుట ప్రారంభించిరి. పొగాకు ఉత్పత్తిదార్లు యీ దుర్భరపరిస్థితులనుండి విముక్తి నొందితే న్యాయమైన ధరలను రాబట్టుకొనుటకు వీలగు సౌకర్యములను కల్పించవలసిన బాధ్యత ప్రభుత్వముపై నున్నది. పొగాకు ఉత్పత్తిదార్ల సహకార సంఘములను ఏర్పాటుచేసి రైతులు తమకు న్యాయంగా రావలసిన ధరలను రాబట్టుకొనుటకు వీలగు ఏర్పాట్లను ప్రభుత్వము చేయవలెను. ఐతే యీపై ఏర్పాట్లను చేయుటకుగాను ప్రభుత్వము నియమించబోవు సంఘములందు రైతులకు ప్రాతినిధ్యము వహించువారిని మాత్రమే తీసుకొనవలెను. లేనిమొదల రైతులకు న్యాయము జరుగుట దుర్లభము. గుంటూరు జిల్లా పొగాకు మార్కెటింగు కమిటీ ఎన్నికలను పరిశీలించిన యీ విషయము స్పష్టపడగలదు. కాబట్టి ప్రభుత్వము యీ విషయములనన్నిటిని దృష్టియందుంచుకొని రైతులకు న్యాయముజరుగు విధముగా ప్రవర్తించవలెను. ఈ విషయంలో రైతులుకూడ అప్రమత్తులై ఉండవలెను."

ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు సంఘ ఉపాధ్యక్షులు శ్రీ పి. తిమ్మారెడ్డిగారు ఉపన్యసించుచు, పొగాకు ఉత్పత్తిదార్లకు రాష్ట్ర కాంగ్రెసు ఎల్లప్పుడు సహాయము చేయగలదని చెప్పిరి.

తరువాత యీ క్రింది తీర్మానములు ఆమోదించబడెను.

కేంద్రరాష్ట్ర ప్రభుత్వములు, రైతుసంఘములకు బొగ్గు విరివిగా సరఫరా చేయించవలెను. రైతులు ఉత్పత్తిచేసిన పొగాకుకు న్యాయమగు ధరలను నిర్ణయించవలెను. పొగాకు ఉత్పత్తిదార్ల సహకారసంఘములను స్థాపించి తక్కువ వడ్డీలకు అప్పులనుయిచ్చే సౌకర్యములు కలిగించవలెను. కేంద్ర పొగాకు సలహాసంఘమందు రైతులకు ప్రాతినిధ్యము వహించువారిని మాత్రమే ఎన్నుకొనవలెను. రైతులకు సౌకర్యములు కల్గించుటకుగాను ఎక్సైజు ఆదాయమునుండి కనీసము 6 కోట్లరూపాయలనైనను ప్రత్యేకించవలెను.

శ్రీ బాచిన సుబ్బారావుగారి వందనములతో మహాసభ ముగిసెను.

గాంధి స్మారక నిధి

(1-వ పేజీ తరువాయి)

ప్రారంభింపబడింది ఆ ఉత్తమ ఆదర్శాలను మన జీవితంలో అనుసరించడానికి చిత్తశుద్ధితో కృషిచేసినప్పుడే, గాంధీజీ దివ్యస్మృతికి మనం ఘటించే అంజలి వాస్తవికమైనది అవుతుంది. జాతిమత వివక్షతలకు ప్రతిబంధకాలకు రాజకీయ విభేదాలకు అతీతమైన ఆదర్శాలవి. ఈ నిధి లక్ష్యసాధనకు హృదయపూర్వకంగా తోడ్పడుతూ, ఆ ధర్మాల సఫలతకు కృషిచేయడం ప్రతిభారతీయుని విద్యుక్తకర్తవ్యం.

ప్రత్యక్షరూపేణ విరాళాలివ్వడమేగాక, యీ నిధి సేకరణకు, ప్రజలు యింకా అనేకవిధాలుగా తోడ్పడవచ్చు. రాష్ట్రాలలోనూ, సంస్థానాలలోనూ, యీ నిధి వసూళ్లకై నియమింపబడుతున్న కమిటీలకు సంబంధించిన పనులను ఐచ్ఛికంగా చేయవలసిన బాధ్యతకల పెద్ద [illegible] ముందుకు రావచ్చు. కేంద్రకమిటీ కార్యాలయంలో (6. జంతర్‌మంతర్ రోడ్డు) వేతనంతో గాని లేక వేతనం లేకుండాగాని పనిచేయడానికి, అకౌంటెంట్లు స్టెనోగ్రాఫర్లు, టైపిస్టులు, జనరల్ అసిస్టెంట్సు చాలా అవసరం. రిటైర్డు అకౌంటెంట్సు, అసిస్టెంటు అకౌంటెంట్సు ముందుకువస్తే చాలామంచిది. ఉచితంగా పనిచేయ నిష్టపడనివారికి స్వల్పవేతన మివ్వబడుతుంది. అంతేగాని ప్రభుత్వంగాని వాణిజ్యసంస్థలుగాని యిచ్చేటంతగా వేతనాలివ్వలేము. కేంద్రకమిటీ కార్యాలయ ఆఫీసులకు, సిబ్బంది నివసించేందుకు తగినయిండ్లు అవసరంగా కావాలి. ఎవరైనా యిస్తే యెడల కృతజ్ఞతాపూర్వకంగా స్వీకరిస్తాము. ప్రజలనుంచి విరాళాలు రాష్ట్రకమిటీలకు, కేంద్ర కమిటీకి వస్తూనే ఉన్నాయి. అయితే ప్రజలు తమ తమ విరాళాలను సరాసరి కమిటీల కార్యాలయాలకుగాని లేక, పంజాబ్ నేషనల్ బ్యాంక్, సెంట్రల్ బ్యాంక్, భారత బ్యాంక్, ఇంపీరియల్ బ్యాంక్ మున్నగు బ్యాంకులకుగాని పంపినట్లయితే, స్మారకనిధి వసూళ్లకు సంబంధించిన కమిటీలపని సులువౌతుంది. ప్రతివ్యక్తివద్దకూ, ప్రతి సంస్థకడకూ, వెళ్లి విరాళాలను వసూలు చేయడానికి మన కార్యకర్తలు, మన కమిటీలు ప్రయత్నించాలి. విరాళాలను వసూలు చేయగల అధికారంలేని వ్యక్తికెవరూ విరాళాల నివ్వగూడదు. బాపూజీ పేరట స్మారకనిధి వసూలకు ప్రత్యేకంగా నిధిని స్థాపించడం తగదని విజ్ఞప్తిచేస్తున్నాం.

ఈ నిధి వసూలు జయప్రదంగా జరగడంపైనే, గాంధీజీ ఆదర్శాల ప్రచారానికై నియమింపబడిన సంస్థ భవిష్యత్తు కొంతవరకు ఆధారపడి ఉన్నది. గాంధీజీ ఆదర్శాలను ప్రచారంచేస్తూ వాటిని ఆచరణలోకి తెచ్చేందుకుగాను యీ సంస్థను యెలా యేర్పాటు చేయాలి అనే విషయాన్ని, ప్రజా ప్రతినిధిసంఘం నిర్ణయిస్తుంది. ఈ సంఘం నెమ్మదిగా నియమింపబడుతుంది.

మన ప్రస్తుత కర్తవ్యం నిధి వసూలు. ఈ నిధి యింత మొత్తంవరకూ వసూలు చేయాలనే నియమం యేర్పాటు చేయబడలేదు. ఏ కమిటీగూడా అంచనా వేయనక్కర అధికంగానే వసూలుకావాలి. నిధి వసూలుకై, ప్రతి రాష్ట్రంలోనూ నియమింపబడిన కమిటీలు తమ వసూళ్ల వివరాలను, విరాళాలిచ్చినవారి పేర్ల జాబితాలను తెలుపుతూ 15 రోజులకొకసారి నివేదికలను రాష్ట్ర కేంద్రకమిటీల కార్యాలయాలకు పంపాలి.

నిజాంతో సంప్రతింపులు

[1-వ పేజీ తరువాయి]

కల్లోలము చెందిన వ్యక్తులను [illegible] స్వర్గలు కలిగించి, బాధ్యతాయుత ప్రభుత్వస్థాపన జరగాలనీ ఇత్తెహాదుల్, రజాకర్ దళాలను రద్దుచేయాలనీ ఏకకంఠంతో కలుపుతున్న ప్రజలను చీల్చటానికి అలక్ష్యం చేయడనే ఊహించవచ్చును. ఆధునిక అభిప్రాయాలకు అనుగుణంగా ఎంతో ముందు నడుస్తున్న మైసూరులాంటి సంస్థానంలో నే దివాన్ ఈ [illegible] పన్నాడు. కాని సంస్థాన కాంగ్రెసువారు మాత్రం దృఢంగా నిలబడి, బాధ్యతాయుత ప్రభుత్వాన్ని వయోజనవోటింగు పద్ధతిపై ప్రజాకరిమస్తూ ఏర్పరుస్తూ మహారాజా ప్రకటన చేసేవరకూ దివాన్‌ను కలుసుకొనటానికే సంప్రతించలేదు.

కాబట్టి ఈపరిస్థితిలో ప్రజాగౌరవానికి, విశ్వాసానికి పాత్రులయిన వారికి ఒక హెచ్చరిక చేయవలసివున్నది. మనమంత ఏకగ్రీవంగా కోరుతున్నట్లుగా బాధ్యతాయుత ప్రభుత్వ స్థాపనకూ, వయోజనవోటింగుపద్ధతిపై ప్రజాప్రతినిధుల నెలకొల్పటానికీ, ఇత్తెహాదుల్, రజాకర్ దళాలను రద్దుచేయటానికీ, ప్రభుత్వం ముందు అంగీకరిస్తే తప్ప ఎవ్వరూ ప్రధాని ఆహ్వానాలను మన్నించకూడదు. ఇప్పుడు మన మేమాత్రం చలించినా, కనీసం 59 సంలవరకూ దాని దుష్ఫలితాలను అనుభవించవలసి వస్తుంది."

అతిమానుష శక్తిగల జ్యోతిష్కుడు, తంత్రజ్ఞుడు

జ్యోతిష సామ్రాట్, పండిత శ్రీ రమేశచంద్రభట్టాచార్య, యోగ విద్యా విభూషణ, జ్యోతిషార్ణవ, జ్యోతిష శిరోమణి, సాముద్రికరత్న, ఎం. ఆర్. ఏ. ఎస్ (లండన్), అంతర్జాతీయ ప్రఖ్యాతిగాంచిన కలకత్తా, 105, గ్రేస్ట్రీట్, వసంతనివాస్‌లోని ఆలిండియా అస్ట్రలాజికల్ అండ్ అస్ట్రనామికల్ సొసైటీకిని, వారణాసి పండిత సభకును అధ్యక్షుడు, భారతదేశపు ప్రసిద్ధ జ్యోతిష్కుడు, తంత్రజ్ఞుడు, సాముద్రికవేత్త, మనిషినిమాసి చూడటంతోనే అని భూత వర్తమానాలను భావిని గురించి చెప్పగలడు. అతని జ్యోతిష ఫలితములు, తాంత్రికవిధులు, మానవుని శాంతి, సంపద, సౌఖ్యములను పెంపొందించుటలో అతని అనేక కవచములు ఇండియాలోని అనేకమంది రాజులు, మహారాజులు, స్వదేశ సంస్థానాధిపతులు, పేరొందిన నాయకులు, పలుకుబడిగలవారు, ప్రివీకౌన్సిలర్లు, హైకోర్టుల న్యాయాధిపతులు, డివిజనల్ కమిషనర్లు మేజిస్ట్రేట్లు మొదలైనవారున్ను బ్రిటన్, యు. ఎస్. ఏ., జపాన్, చైనా, మలయా, ఆఫ్రికా, ఇంకా ప్రపంచంలోని అనేక దేశాల గొప్పవారు, స్వోపయోగం నిమిత్తం పరీక్షచేసి చూసి ప్రశంసించియున్నారు. వీరిచే అయాచితముగా నివ్వబడిన అనేక యోగ్యతాపత్రికలు, ప్రపంచంలో అనేకచోట్లనుండి నిత్యమూ వచ్చే క్రొత్త యోగ్యతాపత్రికలు సొసైటి హెడ్డాఫీసువద్ద పరీక్షించి చూడవచ్చును. మీరు కూడా వారి అద్భుత సహాయ సలహాలవల్ల ప్రస్తుతపు ఆర్థిక చిక్కులు, కుటుంబంలో అసౌఖ్యం, కష్టాలు, మొండిజబ్బులు, ప్రమాదాలు మొదలైన వాటినుండి తప్పించుకొని, పరిపూర్ణారోగ్యము, సౌఖ్యము, సుస్థిరమైన భవిష్యత్తులతో సుఖంగా వుండవచ్చును. 1939 సంవత్సరంలో ద్వితీయ ప్రపంచ సంగ్రామము ప్రకటింపబడిన కొన్ని గంటలలోనే బ్రిటిష్ విజయాన్ని, 1946 లో ఇంగ్లండు ప్రభుత్వ విజయాన్ని, భారత స్వాతంత్ర్య ప్రాప్తిని గురించి చెప్పగలిగిన మొదటి జ్యోతిష్కుడు పండిట్జీ ఒక్కరే. ఈ చెప్పిన ఫలితాలవల్ల వీరికి ఇంగ్లండు రాజాగారివల్ల ఇండియా వైస్రాయిగారివల్ల, బెంగాల్ గవర్నరు గారివల్ల ఇంకా అనేక భారత మహాపురుషులనుండి, అమితంగా ప్రశంసలు, బొగడ్తలు లభించినవి. ఇంతే గాకుండా ప్రస్తుతం ఇండియాలో పదునెనిమిదిమంది సంస్థానాధిపతులకు జ్యోతిష సలహాదారుగా వున్న పండిట్జీ, 1938 లో అఖిలభారత పండితసభవారిచే "జ్యోతిష శిరోమణి" బిరుదు యివ్వబడిరి. 1947 సంవత్సరంలో కాశీలో, వారణాసి పండిత సభలో "జ్యోతిష సామ్రాట్"-జ్యోతిష, ఫలశాస్త్రముల చక్రవర్తి-యను బిరుదును పొందిరి. ఈ సభవారు భారతదేశంలో ఏ జోస్యునికి ఇంతవరకూ యిట్టి బిరుదును ఇవ్వలేదు.

అన్ని ఆశలూ కోల్పోయిన వ్యక్తులు పండిట్జీ యొక్క శక్తులను పరీక్షింపవలయునని కోరబడుచున్నారు.

అద్భుత తాయెత్తులు (గ్యారంటీ)

పనిచేయనిచో డబ్బు వాపసు.

ధనదకవచము, లేక రోత్సుచైల్డు తాయెతు:- దీని ధరించినవారు కొద్ది శ్రమతో అధికధనాన్ని ఆర్జించగలరు. ఎప్పుడైనా, దేన్నిగురించైనా తలుచుకున్నంత మాత్రాన అది చేకూరుతుంది. లక్ష్మీదేవి వారి యింట్లో చిరస్థాయిగా వుండి, పుత్రసంతానం, అపార సంపద, దీర్ఘాయువు, పేరు ప్రతిష్ఠలు చేకూర్చును. దరిద్రుణ్ణికూడ (తంత్రములో వ్రాసియున్న ప్రకారం) రాజువలె ధనవంతుని చేయును. వెల రు. 7-10-0 ప్రత్యేకపుది, శీఘ్రప్రయోజనాన్ని కల్గించగల ప్రభావంగలది. రు. 29-11-0 అత్యధిక ప్రయోజనం గల సూపర్ స్పెషల్ రు. 129-11-0.

బగళముఖి కవచము:- ఇది మీ శత్రువులను జయించుటకు గొప్పదగును. ఈ కవచ ప్రభావంవల్ల దీనిని ధరించినవారు ఉద్యోగంలో అభివృద్ధి, అధికారుల ప్రాపకము పొందగలరు. సివిల్, క్రిమినల్ వ్యాజ్యములలో గెలుపు చేకూర్చుటకు సాటిలేనిది. ఇది అన్ని ప్రమాదములకు, అపాయములకు రక్షణము. వెల రు. 9-2-0 ప్రత్యేకపుది శీఘ్రప్రయోజనాన్ని కలిగించేది. రు. 34-2-0 (భోవాల్ కేసును గెలిచిన భోవాల్ కుమార్ దీనిని ధరించిరి) అత్యధిక ప్రయోజనం గల సూపర్ స్పెషల్ రు. 184-4-0.

వశీకరణ (మోహిని) కవచం:- కోరినవారిని తప్పక చెప్పుచేతలలోనికి తీసుకొనివచ్చును. వెల రు. 11-8-0 ప్రత్యేకపుది, సత్వర ప్రయోజనకారి రు. 34-2-0 అత్యధిక ప్రయోజనం గల సూపర్ స్పెషల్ రు. 387-14-0.

నృసింహ కవచము:- ఈ కవచము ధరించినయడల స్త్రీల వంధ్యత్వము పోవును. స్త్రీల జబ్బులు కుదురును. పొత్తికడుపులో గడ్డ కట్టుకున్న రక్తము సడలును. బహిష్టు సక్రమమగును. అధికరక్త స్రావము ఆగును. జననేంద్రియము సక్రమస్థితికివచ్చును. దయ్యములనుండి భూతములనుండి రక్షించును. వెల రు. 7-5-0. శీఘ్ర ఫలితముల గూర్పు స్పెషల్ రు. 19-9-0 సూపర్ స్పెషల్ రు. 63-9-0.

సరస్వతి కవచము:- ఇది ముఖ్యంగా బాలబాలికలకు పడుచువారికి ఉపయోగపడును. పరీక్షలలో తరచుతప్పి, జ్ఞాపకశక్తిలేక భిన్నులై జీవితం గడిపేవారు దీని ధరించాలి. ధర రు. 9-9-0 స్పెషల్ రు. 38-9-0 సూపర్, జీవిత పర్యంతమూ మంచి ఫలితాలు ఇచ్చేది రు. 427-13-0.

N. B:- ఇవేగాకుండా జీవితమంతా అసాధారణ ఫలితాలు యిచ్చే అనేక గుర్తైన కవచాలు వున్నవి. కోరినచో ఉచితముగా పంపబడు మా కేటలాగులో చూడవచ్చును.

ఆల్ ఇండియా అస్ట్రలాజికల్ అండ్ అస్ట్రనామికల్ సొసైటీ.

రిజష్టర్డు (స్థాపితం: 1907 A. D.)

(మారప్రాచ్యంలోనూ భారతదేశంలోనూ నమ్మకమైన, పురాతన అస్ట్రలాజికల్ సొసైటి)

హెడ్డాఫీసు: 105 (A. P.) గ్రేస్ట్రీట్, 'బసంత్ నివాస్' కలకత్తా (శ్రీశ్రీ నవగ్రహ అండ్ కాళీదేవాలయం.) సంప్రదించువేళలు: ఉదయం 8-30 మొదలు 11 వరకు ఫోను బి. బి. 3685. బ్రాంచిఆఫీసు: 47 ధర్మతల్లాస్ట్రీటు (వెల్లెస్లి జంక్షన్) కలకత్తా, ఫోను Cal 5742. సంప్రదించువేళలు: సాయంత్రం 5. మొదలు 7 వరకు. లండన్ ఆఫీసు:- మిస్టర్ ఎం. ఎ. కర్టిస్ 7-A, వెస్ట్ వే, రేనిస్ పార్కు, లండన్.

మునిసిపాలిటీలకు ప్రత్యేక సౌకర్యాలు
స్థానిక పరిపాలన శాఖామంత్రి వివరణ

బెజవాడ, మార్చి 1: మదరాసు స్థానిక పరిపాలనా శాఖామంత్రి గౌ॥ కళ్లూరి చంద్రమౌళి, మాజీ శాసనసభ్యుడు నంబి గౌ॥ వేముల కూర్మయ్య గార్లు నిన్న ఇక్కడకు వచ్చిన సందర్భమున ఒక బహిరంగ సభ ఏర్పాటు చేయబడెను. స్థానికపురపాలకసంఘ అధ్యక్షులు డా॥ టి. వి. ఎస్. చలపతిరావుగారు పురపాలక సంఘం తరఫున స్థానిక పరిపాలనా మంత్రిగారికి స్వాగతపత్రము సమర్పించిరి. ప్రజా సౌకర్యాల నిమిత్తం బెజవాడ పట్టణమును అభివృద్ధి చేయుటకుగాను ప్రభుత్వమువారు యీ మునిసిపాలిటీకి 25 లక్షల రూపాయలు అప్పు యివ్వవలసిందని చలపతిరావుగారు స్థానిక పరిపాలనా మంత్రిగారిని కోరిరి. ప్రజాసేవ ఇతోధికంగా చేయుటకు వీలుగా మునిసిపాలిటీలకు ఎక్కువ అధికారములు లభించునట్లు ఒక బిల్లుయీడ ప్రవేశపెట్టవలసిందని చలపతిరావుగారు మంత్రిగారిని కోరిరి. గౌ॥ కల్లూరు చంద్రమౌళిగారు స్వాగతపత్రమునకు సమాధానమిచ్చుచు, మునిసిపాలిటీలకు, పంచాయతీబోర్డులకు ప్రత్యేక సౌకర్యములు సభించునట్లు ఒకబిల్లు తయారుచేయబడి సిద్ధముగానున్నదని చెప్పిరి. బెజవాడ పట్టణమునకు పారిశ్రామికంగా మంచి భవిష్యత్తు ఉన్నది కాబట్టి దాని అభివృద్ధియందుపై ప్రభుత్వము తప్పక సహాయము చేయునని మంత్రిగారుచెప్పిరి. శ్రీ చలపతిరావుగారి వందన సమర్పణతో సభముగిసెను. (స్వ. వి.)

గుంటూరు వైద్య కళాశాల
రాష్ట్రవైద్య సంఘ తీర్మానం

విజయవాడ, మార్చి 2: గుంటూరువైద్యకళాశాలను రద్దుచేయవద్దని కోరుటకు గాను ప్రభుత్వమువద్దకు త్వరలో రాయబారము పంపవలెనని మొన్న గుంటూరులో డా॥ ఎం. వి. కృష్ణరావుగారి అధ్యక్షతను జరిగిన ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఆంధ్రా బ్రాంచి సంఘ సమావేశములో నిర్ణయించిరి. అధ్యక్షులు ఉపన్యసించుచు ప్రభుత్వము తనవద్ద తగినంతధనము లేదనే సాకుతో గుంటూరు వైద్యకళాశాలను రద్దుచేయ నిర్ణయించుట సబబుకాదనియు, గుంటూరు వైద్యకళాశాలలో క్లినికల్ కోర్సును పూర్తిచేసిన విద్యార్థులను తర్ఫీదుకొరకు విశాఖపట్నం వైద్యకళాశాలకు పంపుట సక్రమముకాదనియు చెప్పిరి. ఈ విషయమును పునరాలోచింప వలసిందని ప్రభుత్వమును కోరిరి.

గుంటూరు హిందూ కళాశాలలో బి ఏ; బి కాం: తరగతుల ప్రారంభం

గుంటూరు, మార్చి 1: స్థానిక హిందూ కళాశాలలో రాబోవు జూన్ నెలనుండి బి ఏ; బి కాం. తరగతులు ప్రారంభింపబడవచ్చునని తెలియుచున్నది. ఆంధ్ర విశ్వవిద్యాలయ కళాశాల ప్రిన్సిపాలు శ్రీ వి. ఎస్. కృష్ణ, డా॥ బాధార్ గారు నిన్న యిక్కడకువచ్చి హిందూ కళాశాల ప్రిన్సిపాలుగారిని, మేనేజిమెంటును కలుసుకొని సంప్రదించుట జరిపెను.

గాంధీజీ విగ్రహప్రతిష్ఠ

నిన్న సాయంకాలం శ్రీ వెల్లాకుల జాలయ్యగారి యింటివద్ద శ్రీ మద్ది సుదర్శనం గారు గాంధీజీ విగ్రహమును ప్రతిష్ఠించిరి ఆ సందర్భమున జరిగిన బహిరంగసభలో పలువురు గాంధీజీ దేశసేవను కొనియాడిరి

సర్ ఆర్. వెంకటరత్నం రీసెర్చి మెడల్

వాల్తేరు, మార్చి 1: ఆంధ్ర విశ్వకళాపరిషత్ రిజిస్ట్రారుగారిట్లు వ్రాసిరి:
సర్ ఆర్. వెంకటరత్నం రీసెర్చి మెడలును 1947 సం॥మునకు శ్రీ ఎస్. రామకృష్ణశాస్త్రి గారికి (తిరుపతి) బహూకరించుటకు నిర్ణయించబడినది. కళాపరిషత్ సిండికేటువారు నిర్ణయించిన 'తెలుగులోని వీరశైవ వాఙ్మయము' అను విషయముపై వీరు ఉత్తమవ్యాసమును వ్రాసిరి

బాపూజీ సంతాప సభ

వెంకటాపురం, మార్చి 1: స్థానిక గ్రామణీ విద్యాసంఘ మందిరమున నిన్న సాయంకాలం శ్రీ ఐ. వెంకటరాఘవశర్మ గారి అధ్యక్షతను బాపూజీ సంతాపసభ జరిగెను. దేశమునకు బాపూజీ చేసిన సేవను పలువురు కొనియాడిరి. 'గాంధీజీ మహాత్ముడెట్లయ్యెను?' అను విషయముపై అధ్యక్షులు ప్రసంగించిరి.

ప. గో. జిల్లా కిసాన్ కాంగ్రెస్ ఎన్నికలు

ఏలూరు, మార్చి 3: పశ్చిమ గోదావరి జిల్లా కిసాన్ కాంగ్రెసు సంఘసభ్యులు శ్రీ ఇందుకూరి సత్యనారాయణరాజుగారి అధ్యక్షతను మొన్న సమావేశమై కొత్త సంవత్సరమునకు ఇందుకూరి సత్యనారాయణ రాజుగారిని అధ్యక్షులుగాను, రామచంద్రయ్యగారిని కార్యదర్శిగాను ఎన్నుకొనిరి. స్వ. వి.

వ్యవసాయదారులకు చౌక వడ్డీ ఋణాలు
సి. మల్లికార్జునరావుగారి ప్రకటన

మచిలీపట్నం, మార్చి 3: మద్రాసు వ్యవసాయదారుల ఋణ నివారణ సంఘ అధ్యక్షులు, శ్రీ సి. మల్లికార్జునరావుగారిట్లు ప్రకటిస్తున్నారు.

"వ్యవసాయదారుల ఋణములపై వడ్డీని పూర్తిగా తొలగించవలెనని ప్రభుత్వానికి తెలియజేయవలసిందిగా నన్ను అనేకులు కోరుతున్నారు. వ్యవసాయంపైన జీవించేవారు చెన్నరాజధానిలో అధిక సంఖ్యాకులుగా వున్నారు. వీరికి సహాయంచేసి వ్యవసాయము వృద్ధిచేయుటయే ఋణవిమోచన చట్టపు ఉద్దేశ్యము. కనుక గ్రామాలలో విరివిగా సహకారపరపతి సంఘాలను నిర్మించి తద్వారా చవుకరేటు వడ్డీలకు రైతులకు ఋణసహాయానికి పూనుకోవలసిందిగా నేను ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. అంతేకాక ప్రస్తుతం యిస్తున్న బోనసులను నిలిపివేసి ఆధనమును సహకార సంఘములకు మూలధనంగా యివ్వవలసిందని కూడా కోరుతున్నాను.

ముఖ్యసూచన: ఇప్పుడు గ్రామాలలో ప్రైవేటుగా ఋణము తీస్తున్న ఋణదాతలందరూ నిర్బంధంగా సహకార సంఘములో చేరవలెనని రాష్ట్రప్రభుత్వం ఒక శాసనం చేయవలెను. దీనివలన ప్రైవేటు ఋణములవలన కలుగు కష్టనష్టాలన్నీ తొలగిపోతాయి. పైగా పేద రైతులకు చవుక వడ్డీరేటుతో అప్పు లభిస్తాయి."

ప. గో. జిల్లా చిత్రకళో పాధ్యాయ సంఘ సమావేశం

తణుకు, మార్చి 3: పశ్చిమగోదావరి జిల్లా చిత్రకళోపాధ్యాయ సంఘ సమావేశము శ్రీ ఆ. పుల్లయ్యనాయుడుగారి అధ్యక్షతను మొన్న యిక్కడ జరిగెను. శ్రీ ఇల్లూరి సత్యనారాయణ రాజుగారు ఉపన్యసించుచు విద్యా విషయములలో చిత్రకళకు తగిన ప్రాధాన్యత యివ్వవలెనని చెప్పిరి. చిత్రకళోపాధ్యాయులకు సెకండరీ గ్రేడు ఉపాధ్యాయులతో సమానంగా జీతనాతాలు నివ్వవలెననీ, చిత్రకళను ప్రోత్సహించ వలసినదనీ ప్రభుత్వమును కోరుచూ తీర్మానించిరి.

ఒరిస్సా గవర్నరువద్దకు గంజాం ఆంధ్రుల రాయబారం

కటకం, మార్చి 3: గంజాం ఆంధ్రులతరఫున ప్రహరాజా వల్లభిరాజా, ధర్మరాజాగార్లు ఒరిస్సా గవర్నరువద్దకు రాయబారంవెళ్లి యీక్రింది అంశములను నివేదించిరి. (1) త్వరలో ఏర్పడనున్న ఆంధ్రరాష్ట్రములో చేరవలెనను ఉద్దేశ్యముతో శాంతియుతముగ తమ కార్యక్రమమును కొనసాగించుచున్న ఆంధ్రులను ఒరిస్సా ప్రజలు ప్రభుత్వోద్యోగుల సహాయముతో అమితముగా బాధించుచుండిరి (2) ప్రభుత్వోద్యోగులు ఆంధ్రులను అకారణముగా అరెస్టు చేయుచుండిరి (3) తెలుగుభాషను మాట్లాడు కొంతవారి ప్రజలను తెలుగుభాషను మాట్లాడవద్దని ప్రభుత్వోద్యోగులు నిర్బంధముగా బాధించుచుండిరి. (4) ఆంధ్రులను పూర్తిగా అణగద్రొక్కవలెనను ఉద్దేశ్యముతో ఆంధ్రులకు ప్రభుత్వశాఖలలో ఉద్యోగము లివ్వుట లేదు.

గవర్నరుగారు రాయబారులు తెలియజేసిన అంశములను సావధానముగా విని ఒరిస్సాలోని ఆంధ్రుల కష్టములను తొలగించుటకుగాను అధికారికముగా తగినచర్య తీసుకొందుమని చెప్పిరి.

ఆంధ్రరాష్ట్ర నిర్మాణం

రాజేపల్లిగూడెం, మార్చి 2: భారత రాజ్యాంగ మహాసభవారు ఆంధ్రరాష్ట్ర నిర్మాణాంశమును చేర్చబడకపోవుట శోచనీయమని మొన్న శ్రీ ఎ. సూరయ్యగారి అధ్యక్షతను జరిగిన స్థానిక ఆంధ్రసభ సమావేశములో తీర్మానించిరి. ఆంధ్రరాష్ట్ర నిర్మాణవిషయంలో కాంగ్రెస్ హైకమాండువారు అవలంబించుచున్న విధానమును ఖండించిరి ఆంధ్రరాష్ట్ర సత్వర నిర్మాణము కొరకు ఆంధ్రులందరు కాంగ్రెస్‌నుండి రాజీనామాచేసి ఆందోళన చేయవలసిందని కోరిరి.

జేబరులీగు మహాసభలు

రుద్రవరం, మార్చి 2: జగ్గన్నమాల, పోలవరం గ్రామములలో ఫిబ్రవరినెల 28, 29 తేదీలలో లేబరు లీగు మహాసభలు జరిగెను. పై మహాసభలకు శ్రీ వేమారెడ్డి గారు అధ్యక్షత వహించిరి. కూలీలు ఐకమత్యముతో ప్రవర్తించవలసిన ఆవశ్యకతను గురించి పలువురు ప్రసంగించిరి.

కోటిపల్లి యాత్రికులకు హెచ్చరిక

కాకినాడ, మార్చి 1: గోదావరి జిల్లాలో కలరావ్యాధి వ్యాపించుచున్నది కాబట్టి మహాశివరాత్రి ఉత్సవములకుగాను కోటిపల్లి వెళ్లదలచుకొన్న యాత్రికులు తగుజాగ్రత్త వహించవలసిందని తూర్పు గోదావరిజిల్లా ఆరోగ్యశాఖా కార్యాలయము హెచ్చరిక చేయుచుండిరి.

వీరేశలింగంగారి శత వార్షిక వర్ధంతి నిర్వహణ

చెన్నపట్నం, మార్చి 4: శ్రీ వీరేశలింగ కవి శతవార్షిక వర్ధంత్యుత్సవమును చెన్నపట్నములో (ఏప్రిల్ 16, 17) రెండురోజులు వైభవంగా జరపాలని ఉత్సవ నిర్వాహణ సంఘంవారు ఈ మధ్య సమావేశమై నిర్ణయించారు.

వీరేశలింగ కవిగారి పేరిట ఆంధ్రవిశ్వవిద్యాలయంలో, విద్యార్థుల ఉపయోగం నిమిత్తం ఎండోమెంటు ఏర్పాటు చేయడానికి 5 వేలూ, ఉత్సవఖర్చులకు 2 వేలూ చెన్నపట్నంలో వసూలు చేయతీర్మానించి, పట్నంలోని ప్రతి ఆంధ్రుడు శక్తి కొద్దీ విరాళాలని విజ్ఞప్తిచేశారు. ఉత్సవ సందర్భంలో కవిగారి నాటకాలు ప్రదర్శనాలు ప్రదర్శించేందుకు పట్నంలోని ఆంధ్రనాటక సభలు, విజ్ఞానసభలు తోడ్పడాలని కోరారు. వీరేశలింగం పంతులుగారు వ్రాసి అచ్చువేయించని గ్రంథాలు సుమారు 10 వేల పేజీలుంటాయని, వాటిలో వెయ్యి పేజీలు అచ్చువేయించుటకు ఏర్పాటుజరిగినది. ఆ పుస్తకాలపై వచ్చే సొమ్మును రాజమహేంద్రవర హితకారిణీ సమాజంవారికిస్తారు.

సింది యా కార్మికతగవు పరిష్కారం

విశాఖపట్నం, మార్చి 1: ఆధివృత ప్రభుత్వ పరిశ్రమలశాఖమంత్రి డా॥ శ్యాంప్రసాద్ ముఖర్జీగారు జోక్యంచేసుకొనుట ఫలితంగా సిందియా కార్మికులును, మానేజిమెంటువారును ఒక పరిష్కారమునకు వచ్చిరి ...కారణమైన అనేకవిషయములపై రాజీ పడిరి. ఈ పరిష్కారమూలో నిబంధనలను 1948 జనవరి 1 నుండి అమలు జరుపుటకు యిరుపక్షములవారును అంగీకరించిరి. బహుశ యిది, 1947 డిసెంబరు నెలలో జరిగిన పారిశ్రామిక మహాసభ అనంతరం పరిష్కరింపబడిన మొదటి కార్మికవివాదము. (స్వ. వి.)

దేవాలయ ప్రవేశబిల్లు
ఒరిస్సా శాసనసభ ఆమోదం

కటకం, మార్చి 6: దేవాలయ ప్రవేశబిల్లును ఒరిస్సా శాసనసభ ఆమోదించింది. ఇకనుండి ఒరిస్సాలోని అన్ని హిందూ దేవాలయములలోను హరిజనులు నిరాటంకముగా ప్రవేశించి దేవుని పూజించవచ్చును. దేవాలయములలో హరిజనులు ప్రవేశించుటను, ఎవరైనను ఆటంకపరచిన యెడల వారికి 6 మాసముల జైలుగాని, రు 500-లు జరిమానాగాని, లేక రెండుగాని విధించుటకు యీ బిల్లు అవకాశమిచ్చుచున్నది: పూరీ జగన్నాథాలయము లో హరిజనులు ప్రవేశించు విషయమై ప్రజాభిప్రాయము తెలుసుకొనుటకుగాను ఒరిస్సా శాసనసభలో శ్రీ పూరీ జగన్నాథ దేవాలయ బిల్లు అను ఒక ప్రత్యేక బిల్లును ప్రవేశపెట్టెను. దేవాలయ నిర్వహణ విషయంలో ఎక్కువ జాగ్రత్త తీసుకొనబడునని యీ బిల్లులో తెలియజేయబడెను. (స్వ. వి)

ప. గో. జిల్లా వైద్యమండలి ఆరోగ్యప్రచారసభ

పోలవరం, మార్చి 1: పశ్చిమగోదావరి జిల్లా వైద్యమండలివారి ఆరోగ్యప్రచార సభ డా॥ బి. వెంకటస్వామినాయుడుగారి అధ్యక్షతను నిన్న యిక్కడ జరిగెను. ఆయుర్వేదము, ఆరోగ్యసూత్రములు, పసుపోషణ అనువిషయములను గూర్చి శ్రీ కలిదిండి బాపిరాజుగారు ఉపన్యసించిరి అధ్యక్షులు ఉపన్యసించుచు ప్రభుత్వము ఆయుర్వేదవైద్యమునకు తగిన ప్రోత్సాహమివ్వవలెనని చెప్పిరి. మహాత్ముని స్మారక చిహ్నముగా ఏలూరులో ఒక ధర్మవైద్యశాలను, ఒక పుస్తకభాండాగారమును నెలకొల్పుటకు నిర్ణయించిరి. ఆసవారిష్టములపై నిషేధం తొలగించవలసిందని ప్రభుత్వమును కోరుచూ తీర్మానించిరి.

చీకటి తాలూకా హరిజన మహాసభ

బరంపురం, మార్చి 1: గంజాం జిల్లా, చీకటి తాలూకా హరిజనమహాసభ శ్రీ ఎం. లక్ష్మీనారాయణగారి అధ్యక్షతను మొన్న జరిగెను. అధ్యక్షులు ఉపన్యసించుచు కాంగ్రెస్ ప్రభుత్వము అధికారములోనికి వచ్చిన తర్వాత యీ జిల్లాలోని సవర్ణ హరిజనులను బాధించుట శోచనీయమని చెప్పిరి. క్రొత్త సంవత్సరమునకు అధ్యక్షులుగా దొడ్డ అప్పలస్వామి, కార్యదర్శిగా పి వెంకటేశ్వర్లుగార్లు ఎన్నికైరి.

భాషారాష్ట్ర విభజన
కౌన్సిల్ సభ్యుని సలహా
బడ్జెట్‌పై చర్చ

చెన్నపట్నం, మార్చి 6: నేడు ఉదయం కౌన్సిల్‌లో బడ్జెట్‌పై చర్చ ప్రారంభమైనపుడు, శ్రీ దామోదరం కృష్ణమూర్తి భాషారాష్ట్ర విభజనపై మాట్లాడుతూ, గాంధీజీ హితవు ననుసరించి ఆంధ్రులు, తమిళులు మిత్రుల్లాగా విభజన జరుపుకోవలెనని సూచించారు.

ఫారూకీ సాహెబ్ బడ్జెట్‌ను విమర్శిస్తూ నిలకసామర్థ్యంనుంచి ఐదుకోట్లరూపాయలను తీసుకోవటం విచారకర విషయమన్నాడు. కొత్తపన్నులేమీ ప్రస్తుతం లేవనేమాట వాస్తవమే. కాని సంవత్సరాంతంలోగా సంపూర్ణంగా మద్యనిషేధం అమల్లోకి వస్తుంది. అప్పుడు తిరిగి నిలవనిధినుంచి డబ్బుతీసుకుంటారా? ప్రజలకు కంట్రోళ్లుకాని, కంట్రోళ్లరద్దుగాని సంబంధంలేదు. వారికి అవసరమైన వస్తువులు దొరికితేచాలు. లీగ్ నేషనల్ గార్డ్సు కావివ్వండి— హిందూసభా వాలంటీర్లు కానివ్వండి— విచారణ లేకుండా ఎందుకు జైల్లో పెట్టబడాలి. కోదండరామిలో మంత్రివర్గం ఎందుకు కోల్పోవ్వాలి? ముస్లిం విద్యాశాఖ డైరెక్టర్ బ్రాహ్మణుడు కాబట్టి ఆయనకు ఉద్యోగకాలపు పొడిగింపు లభించలేదు. డిప్యూటీ డైరెక్టరుగా ఉన్న ఒక ముస్లిం, ఒక క్రిస్టియను కూడా అంతే. కాని ఒక కోయంబత్తూరు బ్రాహ్మణునికి మటుకు ఉద్యోగకాలపు పొడిగింపు దొరికింది.

శ్రీ గోపాలరెడ్డి:- ఆయన కోయంబత్తూరు వ్యక్తి కాబట్టి.

శ్రీ అవినాశిలింగం:- కాదు-కాదు.

జనాబ్ ఫారూకీ:- మత విద్వేషాన్ని గూర్చి తెగమాట్లాడుతున్నారు. కాని అల్పసంఖ్యాకులకు తగిన రక్షణలుండాలి. ఇందులో మత సంబంధమైనది ఏమీలేదు. శ్రీ రంగారెడ్డి రాయలసీమవారికి ప్రత్యేక రక్షణలు కావాలంటున్నారు. అలాగే అల్పసంఖ్యాకులకు రక్షణలు కావాలని ఫరూకీ సాహెబ్ అన్నాడు.

రోడ్రిగస్ గారు మాట్లాడుతూ కొంచెం ఆదివారం కాకుండా శుక్రవారాన్ని ప్రభుత్వ సెలవుదినంగా ప్రకటించాలనటం బాగుండలేదన్నారు. ఈ విషయమై క్రైస్తవపెద్దల్నడిగి ప్రభుత్వం ఒక నిశ్చయానికి రావాలని రోడ్రిగస్ కోరారు.

శ్రీ దామోదరం కృష్ణమూర్తి ఒక కథ చెప్పారు. "ఆదాయం 16 అణాలు— ఖర్చు 15 అణాలు అయితే మిగులు సౌఖ్యం. ఆదాయం 16 అణాలు ఖర్చు 17 అణాలు అయితే మిగిలేది అసౌఖ్యం" అని ఒక పెద్దమనిషి ఒకసారి అన్నాడు. ఆర్థికమంత్రిగారు కేంద్రప్రభుత్వంవారి ఔదార్యంపై ఆధారపడకూడదు. జీవనప్రమాణాన్ని అనుసరించి చిన్న ఉద్యోగుల జీతాలను ఎక్కువచెయ్యాలి. ప్రజాప్రభుత్వంలో కూడా వారి పొట్టలు మాడుచున్నయన్న అపవాదు తెచ్చుకోవద్దు. ఉద్యోగులు సుఖంగా జీవించేటట్లు చూడండి. ఈ తరుణంలో వినాశకాలపు ఒక మహావ్యక్తిని కూడా కోల్పోయాం. మద్రాసు రాష్ట్రంలో భాషాప్రయుక్త రాష్ట్ర విభజన పేరుతో ఆంధ్రులు, తమిళులు సంతోషంగా సుఖంగా గడుపుతున్న జీవితాలలోకి అశాంతిని వ్యాప్తిచేయటానికి పూనుకున్నారు. మహాత్ముని సలహాను అనుసరించి మిత్రుల్లాగా విభజనచేసుకోటం మంచిది. కాని విభేదాలు రాకుండా ప్రభుత్వంవారు ప్రజల్ని కాపాడాలని శ్రీ కృష్ణమూర్తి కోరారు.

ఈస్సా సాహెబ్‌గారుకూడా మాట్లాడారు.

శ్రీ ఆదుసుమిల్లి గోపాలకృష్ణయ్య రైతులకు ఉపయోగించే కార్యక్రమం ఏమీ బడ్జెటులో లేవన్నారు. రైతులకు రూ 70 లక్షలు రెమిషన్ చేశామంటున్నారు. దీనివలన రైతుకు జరగబోయేలాభం లేదు. రైతులదగ్గర డబ్బు తీసుకున్నా సరే కాని వారికి అవసరమయ్యే పనులు చేయవలసింది. అసలు ప్రత్యక్షంగా పన్నుల వేయటాన్ని ఆపెయ్యాలి. ఎన్ని పన్నులైనా ఇవ్వగలిగినవారిపై వేయవచ్చు. ఆదాయాన్నిబట్టి పన్ను వసూలుచేసి స్వరాజ్యమంత్రివర్గంవారు పెట్టే బడ్జెటులో ఏవిధ ప్రసక్తిలేదు—పైగా వ్యవసాయంలో కంకరరోడ్లపై మట్టిపోసి కాల్చవలసిన గతిపట్టింది. పరిపాలనలో అధికారులంతా, కాంగ్రెసు పెద్దలకు సంపూర్ణంగా లొంగిపోయ్యారు; న్యాయం కరువైపోయింది. మంత్రులు బందోబస్తు చేయాలని, ధాన్యపుధరలు న్యాయంగా ఉండేలాగు చూడాలని శ్రీ గోపాలకృష్ణయ్య కోరారు.

శ్రీ సుందరరామయ్య నేత వస్త్రపరిశ్రమ విచారణసంఘంవారు గ్రామాలకు వచ్చి విచారణచేసిన సమయంలో గ్రామస్తులు ఏదో కొత్తపన్నులను ప్రభుత్వం విధించుతుందేమో యని భయపడి, మగ్గాల సంఖ్యలను, సరిగా తెలుపక పోయినారు. ఆ విధముగా తక్కువగా చెప్పబడిన సంఖ్యమీద నూలుకంట్రోలు జరుగుట సంభవించుటచేత నేతవస్త్రవ్యాపారం సరిగా జరుగుట లేకపోయినవని. చేనేతవస్త్రాలు యితరరాష్ట్రాలకు రవాణా చేసేందుకుగల ఆంక్షలు రద్దుచేసినచో వ్యాపారమునకు తగు విధముగా ప్రోత్సాహ మొసగవలెను. లేకపోయినచో కంట్రోలు తీసివేసిన మిల్లువస్త్రము వ్యాపారముతో చేనేతవస్త్రము పోటీ చేయజాలదనిరి.

క్రొత్త ప్రతిపక్షనాయకుడు డాక్టరు జాన్ ఈ ఆర్థికపరిస్థితి, అనేకదేశాల స్థితికన్న చాలా బాగుందన్నారు. రాష్ట్రంలో శాంతిభద్రతలకై డా॥ సుబ్బరాయన్ చాలా సమర్థవంతంగా పనిచేశారు. కాని విచారణలు లేకుండా నిర్బంధాల్ని కొనసాగించటం చాలా అక్రమంగా ఉంది. నిర్బంధితులపై ఆరోపణలు, సోదాలకు కారణాలు తెలియపరచటం మంచిది.

సామాన్య మానవునికి పని, దానికితగిన జీతాలు ఇవ్వాలి. ప్రభుత్వం ఈపని ఎంతవరకు చేసింది? నిరుద్యోగుల ప్రసక్తే ఇందులో లేదు. ఉద్యోగాల విషయంలో నాగరిక ప్రభుత్వాలు చేస్తున్న పనులను ఈ ప్రభుత్వం గమనించిందా? వృద్ధులైన నిరుద్యోగులకు, వితంతువులకు, పిల్లలకు తగిన రక్షణలేవు, సామాన్యమానవుని శ్రేయస్సుకు, ఈ ప్రభుత్వం చాలా తక్కువ చేసింది. పరిశ్రమల అభివృద్ధికి వ్యక్తుల్ని ప్రోత్సహించి, సహాయం చెయ్యాలి. వస్తువులు రక్షణ లేకుండాపోతుంది. రవాణాను జాతీయం చేసే పేరుతో మోటార్ల యజమానులకు అసలు ధరలకన్న తక్కువ ఇస్తున్నారు.

డానియల్ థామస్ గారు: అది విచారణలో ఉన్నది.

డా॥ జాన్: మీవి అన్నీ విచారణ క్రిందే ఉన్నాయి. ఎవరో ఈ బడ్జెట్‌ను ముస్లింలీగ్ బడ్జెట్ అన్నారు—ఒకరు మహాత్మ బడ్జెట్ అన్నారు— ఇది 'విచారణక్రింది' బడ్జెట్ (నవ్వు). అనగా ఆర్థికశాఖ మంత్రి క్రింద ఉన్నది—మంత్రిగారితో ఉంది. ఒకచేత నిచ్చి తీసుకున్నట్లు వారికి సముచితమైన నష్టపరిహారం కొంతధనాన్ని కూడా ఇచ్చుకోవాలి. కాని ప్రభుత్వం అసలు ధరకు చాలాతక్కువ వసూలు. ప్రభుత్వం స్వంత ఆస్తుల్ని, పరిశ్రమను నాశనం చేస్తున్నారు. నిరుద్యోగులకు, ఉద్యోగాలివ్వటం మాని, ఉన్న అవకాశాల్ని కూడా చెరుపుతున్నారు. వర్తకాన్ని వదిలిపెట్టటం ప్రభుత్వానికి తగదు—చేతనైనవారిని చెయ్యనీయాలి.

అధ్యక్షుడు:- మీరు పది నిముషాల్లో ముగించాలి.

డా॥ జాన్:- పోనీ మధ్యాహ్నం మాట్లాడుతాను

అధ్యక్షుడు: మిమ్మల్ని త్వరలో అంతం చేయాల్సి ఉంది. (నవ్వు)

డా॥ జాన్: నా ఉపన్యాసాన్ని ఆపు చేసుకుంటాను (నవ్వు). ప్రభుత్వం పారిశ్రామికులకు ప్రోత్సాహం ఇవ్వాలి ప్రభుత్వ ఉద్యోగుల చిత్తప్రవృత్తులు మారాలి. మద్రాసు వీధుల్లో తిండి లేక ఎందరు పడిఉంటున్నారు. వారి కేమైనా సహాయం ఉన్నదా? ధరలు పెరిగిపోతున్నాయని ఆర్థికమంత్రిగారే ఒప్పుకున్నారు. ధరలు తగ్గుతాయని కూడా మంత్రిగారు ఆశిస్తున్నామన్నారు. నయం ధరల సంగతి "విచారణ క్రింద" లేదు. ఇలా ధరలు పెరిగిపోవటంచూస్తూ ఊరుకుంటే ప్రజాప్రభుత్వమున్నట్లుందా? 1947లో ఒక్క సెంటు భూమికూడా అదనపుసాగు క్రింద రాలేదు.

శ్రీ మాధవమీనన్: బడ్జెట్‌లో అలా అనలేదు.

డా॥ జాన్; కాదు-ఉంది-చెబితే చూపుతాను.

అధ్యక్షుడు: దాన్ని అక్కడకు వదలండి

డా॥ సుబ్బరాయన్: కాదు. దాన్ని చని పెట్టటానికి డా॥ జాన్ నిశ్చయించారు.

డా॥ జాన్: నా ఉపన్యాసం మీకు బాగుండక పోతే మానుకుంటాను.

కొందరు: బాగుంది-చాలా బాగుంది మాట్లాడండి!

డా॥ జాన్: -!—ఇదిగో చూడండి- బడ్జెట్ 7 పేజీలో. నాకు ఇంగ్లీషు రాదని మాధవ మీనన్‌గారి అభిప్రాయం

అధ్యక్షుడు: అక్కడ ఆపి మళ్ళీ కొత్త తిరిగి ప్రారంభించు

డా॥ జాన్: ఏమైనప్పటికి సామాన్య మానవుని కై ప్రభుత్వం ఏమీ చేయటంలేదు. పిల్లలకి చదువుకోటానికి అవకాశాలులేవు. దాటిపోతున్నాయి. పెళ్ళి అయిన మాలాంటివారికి తెలుసుండి కష్టం. విద్యాశాఖమంత్రి బ్రహ్మచారి కావటంతో ఈచిక్కు వచ్చింది (నవ్వు)

అధ్యక్షుడు: బ్రహ్మచార్లమీద పన్ను విధించాలి (నవ్వు)

డా॥ జాన్: ఇక్కడ బాగావెయ్యాలి. విద్యామంత్రి ఘోరసేరం చేస్తున్నాడు. ప్రతిపిల్లకు, పిల్లవాడికి విద్యకావాలి. ప్రతివారికి విద్యాసౌకర్యాలు కలగచేసేదాకా విద్యామంత్రి ఊరితీయ్యాలి. కాని పోయేదాకా కాదు! (నవ్వు)

డా॥ లక్ష్మణస్వామి: అది ఏ కోర్టులో సాక్ష్యమిస్తారు (నవ్వు)

డా॥ జాన్: నా ఉపన్యాసాన్ని అయిపోయింది (నవ్వు) ఇక గృహనిర్మాణం— అది "విచారణక్రింద" ఉంది (నవ్వు) సామాన్యమానవులకి ఏ గృహాలూ లేవు. గృహనిర్మాణ మంత్రి నవ్వుతున్నారు (నవ్వు) సామాన్యమానవునికి కల్లులేకుండా చేసి, మద్యనిషేధాన్ని పెట్టి, ధనవంతులు కూడా తాగుతూ ఉంటున్నారు. కల్లు తేవ నింగ్ ఎందుకు పెట్టకూడదు? మద్యనిషేధమంటూ పెట్టి అక్రమ చర్యల్ని ప్రోత్సహిస్తున్నారు. సామాన్యమానవునికి విద్యలేదు. సుఖంలేదు, ఆరోగ్యంలేదు. చివరకు సామాన్య స్వేచ్ఛకూడా లేదని డా॥ జాన్ తీవ్రంగా విమర్శించారు.

కౌన్సిల్ అల్పాహారానికి లేచింది.

ప్రశ్నోత్తరాలు

మదరాసు, మార్చి 6: మదరాసు కౌన్సిల్ సభ యీవాళ ఉదయం 11 గంటలకు శ్రీ ఆర్. బి. రామకృష్ణరాజాగారి అధ్యక్షతన సమావేశమైంది.

మంత్రి డా॥ పి. సుబ్బరాయన్ శ్రీ భీమరావు ప్రశ్నకు సమాధాన మొసగుచూ అటుకులు మురమురాలు లేవను వస్తువులు కావని సివిల్‌సప్లయిస్ శాఖ ప్రకటించినది వాస్తవమేననియూ, కాని యీ పదార్థాలు ఒకచోటనుండి మరొకచోటకు ఒకస్థలమునుండి వేరొకచోటికి రవాణా చేయరాదని వేరే ఈ తరువు జారీ యయియుండినందున రాయదుర్గ్ నివాసి సత్రసాల భద్రయ్య అను నతడు రాయదుర్గ్‌నుంచి బళ్ళారికి రెండు బస్తాల మురమురాలు రవాణా చేసెనని ఆయనను పోలీసులు 1948 జనవరి 4వ తేదీని అరెస్టుచేసిరనియూ చెప్పిరి. అరెస్టు అయిన 15 నిమిషములలో ఆ వ్యక్తి బెయిలు మీద విడుదలైనాడనియూ ఎక్కువసేపు అతడు నిర్బంధింపబడెననుట ఆరోపణపరిశోధనియూ ఆహార కంట్రోలు లేనందున రద్దయిన కారణమున జిల్లాలో ఒకస్థలంనుండి మరోచోటికి అటుకులు మొరమొరాల రవాణా నిషేధించ లేదనియు బళ్ళారిజిల్లా కలెక్టరు 7వ తేదీని రద్దుచేసివేసి యీ భద్రయ్యమీద కేసు కూడా ఉపసంహరించవలసినదని ఉత్తరవు సిచ్చినారనియూ తెలిపిరి.

స్థానిక సంస్థల ఆడిట్

స్థానికసంస్థల లెక్కల ఆడిట్ కుగాను ప్రభుత్వమునకు నిరుడు రు 484498 కర్చయింకట్టేదనియూ, యిందుకు ఫీసు మేపూ విధించుట లేదనియూ 1947-48 సంవత్సరంలో రూ 110892 చిల్లర సంస్థల నుండి వసూలైనదనియూ మరిక మంత్రి శ్రీ బి. గోపాలరెడ్డిగారు శ్రీ పి. వీరభద్రస్వామి ప్రశ్నకు సమాధానంగా చెప్పిరి.

ఆహారపదార్థాలు వస్త్రకంట్రోళ్ళు ఎత్తివేసినందున కొందరు గజెటెడ్ ఉద్యోగులు కొందరు నాన్‌గెజెటెడ్ ఉద్యోగులను పనినుండితీసివేయడమైనదనియూ ఆహార కంట్రోలు సప్లయి శాఖలు జరుపుతున్న ఉద్యోగులను తీసివేసినందువల్ల ప్రభుత్వానికి ఎంత డబ్బు మిగిలినదీ సంగతి నిర్ణయంగా తెలియదనియూ, వస్త్రకంట్రోలు రద్దు అయినందువల్ల దాదాపు 4 నుండి 5 లక్షల రూపాయలు మిగులు కలుగవచ్చునని ఎంచవచ్చుననియూ శ్రీ మహమ్మదు రంగ మొదల్యారు ప్రశ్నకు సమాధానంగా మంత్రి భక్తవత్సలంగారు చెప్పిరి.

ప్రధాన న్యాయమూర్తికి సత్కారం

మదరాసు, మార్చి 6: మదరాసు హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తిగా నియమింపబడిన శ్రీ పి వి. రాజమన్నార్ గారిని గౌరవించుటకు మదరాసు అడ్వకేట్ల సంఘంవారు నిన్న సాయంత్రం హైకోర్టు ఆవరణలో తేనీటివిందు జరిపిరి.

హైకోర్టు జడ్జీలు, మంత్రులు, మేజిస్ట్రేటులు, అఫీసర్లు అనేకమంది న్యాయవాదులు న్యాయ॥ శ్రీ రాజమన్నార్ గారి తండ్రి శ్రీ పి. వెంకటరమణ రావుగారు విందుకు విచ్చేసియుండిరి. ప్రధాన న్యాయమూర్తి శ్రీ రాజమన్నార్ గారు రాగానే అడ్వకేట్ల సంఘాధ్యక్షుడు శ్రీ కస్తూరి సోమసుందరంగారు వారికి స్వాగత మొసగి పూలమాలలంకృతుని చేసిరి.

ప్రార్థనానంతరం అతిథులందరు ఇష్టాగోష్టి సల్లుపుతూ విందారగించిన మీదట న్యాయ॥ రాజమన్నార్ గారు విందుకు వచ్చిన వారందరిని కలుసుకొని పలువురు ప్రశ్నలతో పరిచయం చేసుకున్నారు. అతిథులందరు యీ విధంగా కొంతసేపు ప్రొద్దుపుచ్చి వెడలిపోయిరి. విందు సందర్భమున శ్రీ వి జె వర్మ ముఖర్జీ వాద్య ప్రదర్శనం కొంతసేపు జరిగెను.

పఠనమందిర ప్రారంభోత్సవం

మదరాసు, మార్చి 6: కిల్పాకులో కార్పొరేషనువారు నెలకొల్పిన పఠనాలయ ప్రారంభోత్సవమును నేటిఉదయం కమీషనుగారు జరిపిరి. ఈ పఠనమందిరమున అన్ని అవసరపుస్తకములతో తెప్పించవలసినదియు, తెలుగుపుస్తకములు తెప్పించవలసినదియు తెలిపెను. ఈ పఠన మందిరమున రాత్రి పాఠశాలలు నడుపబడునని తెలియుచున్నది.

పంచాయతీబోర్డు ప్రకటన

ఆయుర్వేద యింజక్షన్లు

Edited, Printed & Published by S. Sambu Prasad at the Andhra Patrika Press, No. 7. Thambu Chetty St., G. T., Madras

హైదరాబాదులో విద్యార్థుల సత్యాగ్రహం

ఇత్తేహాద్ వలంటీరుల దౌర్జన్య చర్యలు

భారతప్రభుత్వ నాజౌకుపై మంతి

ఔరంగాబాద్, మార్చి 6: గత 15 రోజులనుండి ఔరంగాబాద్ జిల్లా గంగాపురం తాలూకాలో దోపిడీలు, గృహదహనాలు వాత్యలు విరివిగా జరుగుచున్నవి. ఈ తరువచ్చిన హిందువులనంటులను ఇత్తేహాద్ గూండాలు అరబ్బులు పూర్తిగా నాశనము చేసినట్లు విశ్వసనీయంగా తెలియుచున్నది. ఈసందర్భంలో 42 మంది గూండాలు అరెస్టుచేయబడినారని కూడ తెలియుచున్నది. జిల్లా కలెక్టరు, సూపరింటెండెంటుగార్లు తగిన కట్టుదిట్టము చేసి బాధ్యత వహించుటచే పరిస్థితులు అదుపులోకి వచ్చెను. తనపై ఔరంగాబాద్ జిల్లా కలెక్టరు యీవిధమైన చర్యలు తీసుకొనుటను నిరసించుచు, ఆ కలెక్టరును, సూపరింటెండెంటును ఆ జిల్లానుండి బదిలీ చేయవలసిందని ప్రభుత్వముపై ఒత్తిడి తెచ్చుటకుగాను ఇత్తేహాద్ ముస్లిములు ప్రభుత్వమువద్దకు రాయబారము వెళ్లిరి.

సంస్థానములో జరుగుచున్న సంఘటనల విషయమై ప్రభుత్వము అవలంబించుచున్న విధానముపట్ల నిరసన తెలియచేయుచు, హైదరాబాద్, ...

ఇండియన్ యూనియన్ సరిహద్దు నిరోధం

వస్త్రములపై కంట్రోలు తొలగింపు

సత్యాగ్రహోద్యమం

... లగ కసబీలోకి తీసుకొని, పోలీసు స్టేషనుకు తీసుకొని వెళ్లిరి. ఊరేగింపుకూడ నాయకులవెంట స్టేషనుకు వెళ్ళుటకు ప్రయత్నించగా పోలీసులు ఆటంకపరచిరి. వెంటనే ఊరేగింపులోనివారు పోలీసులపై రాళ్లు రువ్విరి ఫలితంగా ప్రక్కనున్న ఎలక్ట్రిక్ బల్బులు కొన్ని పగిలిపోయెను. ఊరేగింపును చెదరగొట్టుటకుగాను పోలీసులు లాఠీఛార్జి చేయగా 6 గురికి గాయములు తగిలెను.

ఔరంగాబాద్ గ్రామాలపై ఇత్తేహాదుల్ గూండాల దాడి

ఔరంగాబాద్, మార్చి 6: ఇత్తేహాదుల్ గూండాలు కొందరు తుపాకులు, బరిసెలు, మొదలైన ఆయుధాలతో ఔరంగాబాద్ జిల్లాలోని మోడా, నలూ, మొదలైన 4 గ్రామాలమీద దాడిచేసి హిందువుల ఇళ్లను దోచుకున్నారని తెలియుచున్నది. మోడా గ్రామంలో వారొక హిందూ ధనికుని కాల్చిచంపి, అతనిసేవకుని దగ్గిని తీవ్రంగా గాయపరిచి 15 వేల రూపాయలను దోచుకున్నారు. ఆగ్రామంలో కొందరు హిందూ స్త్రీలను కూడా వారు చెరిచారు.

ఈ విషయం తెలియగానే స్థానిక తాలూక్దారు కొంత పోలీసు సిబ్బందితో అక్కడకు వెళ్లి పరిస్థితులను అదుపులోకి తెచ్చారనీ ...

ప్లీడర్ల ఇళ్ళముందు పికెటింగు

భారతవ్యతిరేక వ్యాసాలకు నిజాం సమ్మతి

సర్దార్ పటేల్ ఆరోగ్యం

ఉత్తరవిశాఖ కిసాన్ కాంగ్రెస్ మహాసభ సమావేశం

విశాఖపట్నంలో ప్రధాని నెహ్రూ కార్యక్రమం

జిల్లాకాంగ్రెసు అధ్యక్షుని ప్రకటన

విశాఖపట్నం, మార్చి 6: విశాఖపట్టణం జిల్లా కాంగ్రెసు అధ్యక్షుడు జె. బి. అప్పారావుగారు ఈ క్రింది విధంగా వ్రాస్తున్నారు:

"ఇండియా ప్రధాని పండిత నెహ్రూ 14 తే విశాఖపట్నం వచ్చే సందర్భంలో కార్యక్రమాన్ని నిర్ణయించుమని ఆయన కార్యదర్శులు జిల్లా కాంగ్రెసు అధ్యక్షుడు అప్పారావుగారిని నియమించారు. అందుచేత ఆయన సింధియా కంపెనీ వారినీ, తెన్నేటి విశ్వనాథంగారినీ, జిల్లా ఉద్యోగులనూ కలుసుకుని సంప్రదింపులు జరిపి అవసరమైన ఏర్పాట్లను చేస్తున్నారు. ఈ సందర్భంలో ఆయన ప్రజలకు యీ క్రింది విజ్ఞప్తి చేస్తున్నారు:

"12 సం॥ల క్రిందట పండిత నెహ్రూ ఆంధ్రదేశానికి వచ్చినప్పుడు జయ స్వాతంత్ర్య యుద్ధాన్ని నడుపుతున్న మహాసేనానిగా వచ్చారు. కాని యిప్పుడాయన స్వతంత్ర భారత ప్రధానిగా వస్తున్నాడు. ..."

వ్యాయామవిద్య మహాసభ

వ్యాయామాభివృద్ధికి సూచనలు

కృష్ణాజిల్లా ఉపాధ్యాయ పండిత పరిషత్తు ఎన్నికలు

విశాఖ జిల్లా ఉపాధ్యాయ సంఘ ప్రత్యేక సమావేశం

భారత ప్రభుత్వము డిస్పోజల్సు టెండరు నోటీసు

సూచక్ స్పెసిఫికేషన్	టెండరు నెం. RCM/29992/MS.
టెండర్లు అందజేయవలసిన తేదీ	30-3-1948 తేదీ సాయంత్రం 3 గంటలు.
టెండర్లు తెరుచు తేదీ	30-3-1948 తేదీ సాయంత్రం 4 గంటలు.
	30-4-1948.

రీజనల్ కమిషనర్ (డిస్పోజల్సు), సదరన్ సర్కిల్సు, మద్రాసు